ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

విజన్ ఆంధ్ర తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

ఆదివారం 19 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 26
Sunrday 19 April 2026 | Vol.No 28 Issue No .26
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ది లేదు

- బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం
- చిత్తుశద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- అందుకు ఇండియూ కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదరుదెబ్బలు తప్పవు
- తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,ఏప్రిల్18 : మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి.

మిగతా 2లో..

## హర్మూజ్‌పై మళ్లీ పీటముడి

- మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన




టెహ్రాన్,ఏప్రిల్18 : పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. హోర్ముజ్ జలసంధి తెరుచుకుందనే ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. అమెరికా తమ నౌకలపై విధించిన సముద్ర నిర్బంధం కొనసాగుతుండడమే ఇందుకు కారణమని టెహ్రాన్

మిగతా 2లో..

## భూముల మార్కెట్ విలువ పెంచే ప్రతిపాదన

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్18 : త్వరలోనే భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు భూముల ధరల పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. అలాగే కేబినెట్ విస్తరణపై చర్చ జరుగుతోందని, అది విడతల వారీగా జరిగే అవకాశం ఉందని తెలిపారు.ధరణి పోర్టల్‌కు

మిగతా 2లో..

## బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

- కుమారస్వామికి విజ్ఞప్తి చేసిన సిఎం రేవంత్



న్యూఢిల్లీ,ఏప్రిల్18 : కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాసవర్మను సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కుమారస్వామికి విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఉక్కు కొరత తగ్గడంతోపాటు.. పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో భాగంగా

మిగతా 2లో..

## మహిళా బిల్లుపై నిరసనలకు పిలుపు

- బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు గృహనిర్బంధం



హైదరాబాద్,ఏప్రిల్18 : తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు పిలుపునివ్వడంతో శనివారం ఉదయాన్నే రాంచందర్

## మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

- బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి
- ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి
- కేబినేట్ భేటీలో ప్రధాని మోడీ సూచన
- కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు
- 13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు



న్యూఢిల్లీ,ఏప్రిల్18 : మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా

మిగతా 2లో..

## పులి బయటకు వస్తే..ఎన్ని మేకలను మింగిందో చెబుతాం

- ఎన్ని ఆవులను తిన్నదో బయటపెడతాం
- కెసిఆర్ జగిత్యాల సభపై పిసిసి చీఫ్ సెటైర్లు



హైదరాబాద్,ఏప్రిల్18 : పులి బయటకు వస్తే సంగతి చెబుతామని పరోక్షంగా కెసిఆర్ ను ఉద్దేశించి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని.. పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొన్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయటపెడుతామని వార్నింగ్

మిగతా 2లో..

## మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం

- సమాధానం చెప్పకోలేని స్థితిలో విపక్షాలు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



న్యూఢిల్లీ,ఏప్రిల్18 : నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ బిల్లులను అడ్డుకోవడం చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చరిత్రలో

మిగతా 2లో..



## తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య

- పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు
- ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు
- రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కెటిఆర్
- జగిత్యాలలో కెసిఆర్ ఆశీర్వాద సభ ఏర్పట్లు పరిశీలన

జగిత్యాల,ఏప్రిల్18 : బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి

మిగతా 2లో..

## మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

- డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు
- అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్



చెన్నై,ఏప్రిల్18 : మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు.

మిగతా 2లో..

## పునర్వికకు పునర్జన్మ

నూరేళ్లు జీవించు చిట్టితల్లీ

- ఖరీదైన ఇంజక్షన్‌కు లోకేశ్ సాయం





మిగతా 2లో..

## మూడుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం

- పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం
- రాజధాని అమరావతి రైతుల త్యాగం మరువలేనిది
- రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అభివృద్దిని అడ్డుకుంటోంది
- మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- స్వచ్ఛాంద్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు




నిడదవోలు,ఏప్రిల్18 : గోదావరి పుష్కరాలను వచయ్చే యేడు బ్రహ్మాండంగా నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అప్పటిలోగా పోలవరం పూర్తి చేస్తామని అన్నారు. గోదావరి పుష్కరాలను మూడోసారి నిర్వహించే అదృష్టం తనకే దక్కిందని అన్నారు. పుష్కరాల కంటే ముందుగానే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వచ్ఛాంద్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో, 2024లో వచ్చిన మెజార్టీ ఎప్పుడూ చూడలేదని ప్రస్తావించారు. తెలిపారు. అమరావతి రాజధానిగా కేంద్రం ఓ బిల్లు తెచ్చిందని పేర్కొన్నారు. అమరావతి రైతుల త్యాగం మరువలేనిదన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడానికి జగన్ అండ్ కోకు మనసొప్పదని విమర్శించారు. పేదలకు

మిగతా 2లో..

## మహిళలను మోసం చేయడంలో కాంగ్రెస్ ఫస్ట్

- ఇప్పటికే 30 ఏళ్లుగా మోసం చేస్తోంది
- మహిళా బిల్లును అడ్డుకోవడం దుర్మార్గం
- నిడదవోలులో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిరసన
- ర్యాలీలో పాల్గొన్న చంద్రబాబు కాంగ్రెస్‌పై ధ్వజం



నిడదవోలు,ఏప్రిల్18 : మహిళలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైపోయిందని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఇప్పటికే 30 ఏళ్లు కాంగ్రెస్ మోసం చేసిందని, మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలవుతాయో ఆ

మిగతా 2లో..



## దత్తపుత్రుడి బండారం బయట పడింది

- బిజెపితో అనుబంధం బట్టబయలు
- జగన్ తీరుపై మండిపడ్డ వైఎస్ షర్మిల

అమరావతి,ఏప్రిల్18 : జగన్ చేసిన నీచపు పనికి వైఎస్సార్ ఆత్మ నిజంగా ఘోషిస్తోందని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. మహిళా బిల్లును, డీ లిమిటేషన్‌కి లింక్ పెట్టడం జగన్ అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని విమర్శించారు. బీజేపీతో ఆయన పెట్టుకున్న అక్రమపొత్తు తేటతెల్లమైందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. విపక్షం ముసుగులో ఉన్నది

మిగతా 2లో..

## నాటి కౌరవసభను గుర్తుచేసిన

### నేటి పార్లమెంటుప్రతిపక్షాల తీరు:బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి



వనపర్తి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 18:నాడు కౌరవసభలోద్రౌపది దేవికి జరిగిన అవమానం చూసి ఆనందించిన కౌరవులు, నేడు పార్లమెంటులో నేటి స్త్రీశక్తిరిజర్వేషన్ బిల్లు ఓటమికి కారణమై క్షణిక ఆనందం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ దాని మిత్రపక్షాల తీరు వికృతంగా కనబడుతుంది బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ వారి మిత్రపక్షాలు సరైన సమయంలో నారీశక్తి కి మూల్యం చెల్లించుకోవాల్సిన సమయం రానే వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తీరును ఖండిస్తున్నామన్నారు.రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తాగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు

## ప్రణయ చిల్డ్రన్స్ క్లినిక్ హాస్పిటల్

### ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ




శేరిలింగంపల్లి .ఏప్రిల్ 18: (విజన్ ఆంధ్ర)మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాధవనగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రణయ చిల్డ్రన్స్ క్లినిక్ హాస్పిటల్ ను తెలంగాణ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ &టెక్నాలజీ శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ మాజీ కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . ఈ కార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యేలి



అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) .ఏప్రిల్ 18.2026కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలోని ఎ పెందోర్ శ్యాంరావు పటేల్ గారి స్మారకార్థం 'సేవా సమితి' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను లిఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిలి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ను శాలువతో సన్మానించిన యువకులు,అనంతరం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే . ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత క్రీడల్లో రాణించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.క్రీడలతో మనషిక ఉల్లాసం,ఏకాగ్రత వంటివి క్రీడలతో సాధ్యమవుతుంది, ప్రతి రోజు వ్యయం చేసినట్టు ఉంటుంది,అందరూ ఆరోగ్యం గా ఉంటారని సూచించిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి.ఎఈ కార్యక్రమం లో కేరమేరి మండల ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు, మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న కామారెడ్డిగూడ

### గ్రామ అంతర్గత రహదారితో ఆర్థిక వ్యవస్థకు పునాది

### చేవెళ్ళ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో 10 లక్షలు మంజూరు

### కామారెడ్డిగూడ గ్రామ సర్పంచ్ చించెట్టి శంకరమ్మ, ఉప సర్పంచ్ గౌండ్ల శివరాజ్ గౌడ్

వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) : కామారెడ్డి గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ చించెట్టి శంకరమ్మ ఉప సర్పంచ్ బిజెపి మండల అధ్యక్షుడు గౌండ్ల శివరాజ్ గౌడ్ అన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో సిసి రోడ్ల నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేశారని వారు తెలిపారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోగల కామారెడ్డిగూడ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడుతూ గ్రామ అంతర్గత రహదారి వ్యవస్థతో ఆర్థిక అభివృద్ధి చెందుతుందని వారు స్పష్టం చేశారు. అనునిత్యం రాకపోకలు సవ్యంగా సాగేందుకు రహదారి వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని వారు చెప్పారు. గ్రామాభివృద్ధికి సూచికగా గ్రామ అంతర్గత రహదారి వ్యవస్థ కారణమవుతుందని వారు వెల్లడించారు. స్మశాన వాటిక నుండి మెయిన్ రోడ్డు వరకు, మార్క అంజయ్య ఇంటి నుండి వడ్డే మల్లమ్మ ఇంటి వరకు, పీరంపల్లి మహిపాల్ రెడ్డి ఇంటి నుండి ఈడిగి బాలరాజ్ ఇంటి వరకు, సామల శ్రీనివాస్ ఇంటి నుండి రిక్కల చంద్రారెడ్డి ఇంటి వరకు, ఎకమామిడి లాలయ్య ఇంటి నుండి మెయిన్ రోడ్డు వరకు సిసి రోడ్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ సామల అమరేందర్ రెడ్డి గ్రామ బూత్ అధ్యక్షుడు కైలా శ్రీనివాస్ రెడ్డి వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది విధులలో అంకితభావంతో పనిచేయాలి

**జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు సిబ్బందికి సెట్ కాన్ఫరెన్స్ ఏర్పాటు.**

**ప్రతి ఒక్క పోలీసు విధులలో యూనిఫామ్ ధరించాలని, నిజాయితీతో పని చేయాలని సూచన.**

**ఎండాకాలం దృష్ట్యా సిబ్బంది అందరూ సరైన జాగ్రత్తలు పాటించాలి**

**ఇప్పటివరకు జరిగిన బందోబస్తులు సక్రమంగా జరిగినందుకు గాను సిబ్బందికి అభినందనలు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా పోలీసు సిబ్బందితో నేరుగా మాట్లాడేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం ఉదయం 10 గంటలకు సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సుమారు 30 నిమిషాల పాటు కొనసాగిన ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని స్థాయి పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రతి పోలీసు సిబ్బంది తమ విధులపట్ల అంకితభావం ప్రదర్శిస్తూ, నీతి–నిజాయితీలతో పనిచేయాలని సూచించారు. ఇటీవల జిల్లాలో నిర్వహించిన ముఖ్యమైన బందోబస్తులను విజయవంతంగా పూర్తి చేసినందుకు సిబ్బందిని అభినందించారు. ఎండాకాలం దృష్ట్యా సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తగినంత నీరు తాగడం, ఎండలో బయటకు వెళ్లే సందర్భంలో రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినందుకు సిబ్బందిని ప్రశంసిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసుల పాత్రను కొనియాడారు. ప్రజల ప్రాణ నష్టాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోలీస్ స్టేషన్లలో రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి పెండింగ్ లేకుండా నిర్వహించాలని, బాధితులతో గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి రవాణా, రాయితీ బియ్యం అక్రమ రవాణా వంటి అంశాలపై సమాచారం అందించిన సిబ్బందిని ప్రోత్సహిస్తూ నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. జిల్లాలో ఓపెన్ డ్రింకింగ్‌ను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారుల పనితీరును ప్రతి వారం పర్యవేక్షించి, నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధుల్లో ఉన్న ప్రతిసారి యూనిఫామ్ ధరించాలని, యూనిఫామ్‌లో ఉన్నప్పుడు మర్యాదపూర్వక ప్రవర్తన పాటించాలని స్పష్టం చేశారు. సిబ్బందికి వారాంతపు సెలవులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, త్వరలోనే సిబ్బందికి ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ భద్రత, శ్రేయస్సు కోసం పోలీసు వ్యవస్థ కట్టుదిట్టంగా పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సాగిన 'చార్లీచాప్లిన్' జన్మదిన వేడుకలు




హైదరాబాద్ ఏప్రిల్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్ ) : తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ప్రముఖ 'రోజా క్రియేషన్స్' వరంగల్ సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆలేటి శ్యాంసుందర్ నేతృత్వంలో నిర్వహించిన నవ్వుల చక్రవర్తి 'చార్లీచాప్లిన్' 137 వ జన్మదిన వేడుకలలో కళాకారులు అద్భుతంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులకు ఎంతో ఆనందాన్ని కలిగించాయి, మైమరపింపజేసాయి.

గురువారం రవీంద్రభారతి, 2వ అంతస్తు, పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్, హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన ఈ చార్లీచాప్లిన్ జన్మదిన వేడుకలలో హాస్యకర కళాకారులు, మైమ్, మిమిక్రీ, గాన కళాకారులు శ్రవణానందకరంగా, నేత్రపర్వంగా హాస్యరసాన్ని పండించి ప్రేక్షకులను అలరించారు, నవ్వుల చక్రవర్తి 'చార్లీచాప్లిన్' కి గౌరవంగా నివాళి అర్పించారు. కన్నుల పండుగగా సాగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ ఛైర్ పర్సన్ బండా ప్రకాష్ ముదిరాజ్, హాస్యనటుడు శివారెడ్డి హాజరై కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరైన పాత నగర కవుల వేదిక అధ్యక్షుడు, ప్రముఖ సాహితీవేత్త, కవి, రచయిత డాక్టర్. కొరుప్రోలు హరినాథ్ ను , ప్రముఖ సంఘ సేవకుడు ఆధ్యాత్మికవేత్త, కళా పోషకుడు, సేవా మూర్తి, గట్టు మహేష్ బాబు ను , సకల కళా వల్లభుడు నటసార్వభౌముడు, గాయకుడు, చిత్రకారుడు డాక్టర్. కె. రవిమన్యు ను ఘనంగా సత్కరించి వారికీ చార్లీచాప్లిన్ హాస్య శిరోమణి పురస్కారాలను ప్రధానం చేసి సత్కరించి అభినందించారు. అలాగే పలువురు ప్రముఖులకు సేవారత్న, హాస్య కళాకారులకు హాస్యరత్న, గాన కళాకారులకు గాన రత్న పురస్కారాలను ప్రధానం చేసి వారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

### ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### చిన్నారులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్



గద్వాల ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేసే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు సక్రమంగా అందజేస్తూ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శనివారం గట్టు మండలం చమన్ ఖాన్ దొడ్డి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి చిన్నారులతో కలెక్టర్ ముచ్చటించారు. పాఠశాల విద్యార్థులతో వారు నేర్చుకున్న అంశాలను చదివించి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గట్టు మండలం ఆస్పిరషనల్ బ్లాక్ గా ఉందని, సంపూర్ణత అభియాన్ కార్యక్రమం లో ఉన్న 7 అంశాలను 100% జరిగేలా చూడాలని, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే గుడ్ల పరిమాణం తక్కువగా ఉంటే వాపస్ పంపించాలని అక్కడి అధికారులను ఆదేశించారు. పలువురు చిన్నారుల ఎత్తు, బరువు కొలతలను పరిశీలించి తగు సూచనలు చేశారు. వండిన ఆహారాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో వివిధ పాఠ్యాంశాలను చదివించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి మాట్లాడారు. అంతకుముందు గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. మరుగుదొడ్లను నాణ్యతతో నిర్మించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను హెచ్చరించారు.ఈ పర్యటనలో ఐసిడిఎస్ సిడిపిఓ హేమలత, సూపర్వైజర్ కృష్ణవేణి, పంచాయతీరాజ్ ఏఈ రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పాటుపడుతూ..మరిన్ని అవార్డులు అందుకోవాలి

### సోనేరావ్‌ను అభినందించిన ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర) అటవీ ఉత్పత్తులపై ఆధారపడి, పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కొలాం కులస్తుల అభివృద్ధికి, వారిని చైతన్యవంతులుగా తీర్చి దిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ఆదిలాబాద్ జిల్లా ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొడప సోనేరావ్ భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో మరిన్ని ఉన్నతమైన అవార్డులను అందుకోవాలని ఎస్సీ, ఎస్టీ శాఖల రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అభిప్రాయ పడ్డారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14న హైదరాబాద్ నగరంలోని రవీంద్ర భారతిలో నిర్వహించిన జయంతి వేడుకల సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలువురు దళిత రత్న అవార్డుకు ఎంపికయ్యారు. అందులో భాగంగానే గిరిజన తెగలలో ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, ఉపాధి, తదితర రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్న ఆదిలాబాద్ జిల్లా పీవీటీజీ తెగకు చెందిన ఆదిమ గిరిజన కొలాం సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. దీంతో ఎస్సీ, ఎస్టీ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ఆహ్వానం అందడంతో శనివారం ఆయన జగిత్యాల్ జిల్లాలోని ధర్మపురిలో గల మంత్రి క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. దీంతో కొడప సోనేరావ్‌ను మంత్రి శాలువతో సత్కరించి దళిత రత్న అవార్డు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సోనేరావ్ మాట్లాడుతూ.... పీఎం జన్మన్ పథకం కింద ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పలువురు కొలాం తెగకు చెందిన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరయ్యాయన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల ఆదేశాల మేరకు వారికి ఉన్న గుడిసేలను సైతం తొలగించడం జరిగిందన్నారు. వాటి నిర్మాణాలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు భూమి పూజ సైతం చేశారన్నారు. ప్రస్తుతం వాటి నిర్మాణాలను చేయించకుండా కోర్ ఏరియా పేరుతో అటవీ శాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ విషయంలో పలు ఉద్యమాలు చేయడంతో పాటు రాష్ట్ర, కేంద్ర మంత్రులకు కలవడంతో పాటు రాష్ట్ర, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ల దృష్టికి సైతం తీసుకెళ్లాడం జరిగిందన్నారు. అయిన్నప్పటికీ సమస్యకు పరిష్కరం లభించకపోవడంతో ప్రస్తుతం నివాసం ఉండేందుకు ఇండ్లు లేక కొలాం తెగకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరం అయ్యేలా చొరవ తీసుకోవాలని మంత్రిని కోరడం జరిగిందని సోనేరావ్ తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీఎం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కరం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అలాగే త్వరలో ఉట్నూర్‌లో భారీ బహిరంగా సభ ఏర్పాటు చేయాలని, ఆ సభకు తానే స్వయంగా హాజరవుతనని తెలిపిన్నట్లు పేర్కొన్నారు. ఈయన వెంట మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క రాందాస్, కొలాం సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టేకం లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

## ఎల్లారెడ్డిపేటలో బీజేపీ నిరసన

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ :18, (విజన్ ఆంధ్ర)ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల పార్లమెంట్ ఆఫ్ ఇండియా లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుపై రాజకీయ వివాదాల నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి పార్టీల వైఖరిని నిరసిస్తూ, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్, నంది నరేష్, ఊడుగుల యాదగిరి, కిరణ్ నాయక్, జితేందర్, అంతర్పుల తిరుపతి, బురక వేణు, కొత్తపెల్లి అంజయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.బీజేపీ నాయకులు మాట్లాడుతూ మహిళల సాధికారతకు తమ పార్టీ కట్టుబడి ఉందని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.




## 'అభినందన' కృతజ్ఞతా సత్కారాల ప్రధానం



హైదరాబాద్ ఏప్రిల్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : ప్రముఖ సాంస్కృతిక సాంఘీక సేవా సంస్థ 'అభినందన' 40 ఏళ్ళ పండగను పురస్కరించుకొని సంస్థ ఆధ్వర్యంలో కృతజ్ఞతా సత్కారాల కార్యక్రమం శుక్రవారం సాయంత్రం రవీంద్రభారతి, కాన్ఫరెన్స్ హాల్ వేదికగా ఆనందోత్సాహాల మధ్య కన్నుల పండుగ జరిగింది. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో అభినందన వ్యవస్థాపక కార్యదరి డాక్టర్. ఇ. భవాని నేతృత్వంలో నిర్వహించిన ఈ కృతజ్ఞతా సత్కార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్. కె.వి. రమణాచారి ఐ.ఏ.ఎస్ (రి), సభా ప్రారంభకుడుగా సంచాలకుడు బాషా సాంస్కృతిక శాఖ, ఏనుగు నరసింహా రెడ్డి, ఆత్మీయ అతిథులుగా శివపార్వతి ప్రముఖ నటీమణి, కళా జనార్దనమూర్తి అధ్యక్షులు శ్రీ త్యాగరాయ గానసభ, జి.వి.ఎన్. రాజు ప్రముఖ మిమిక్రి కళాకారుడు హాజరై ఆదర్శ మహిళా మూర్తులు జె. వసుంధర, వి.ఎస్. రాజ్యలక్ష్మి, మణి, శోభాపేరిందేవి, ఎమ్.వి. సుబ్బలక్ష్మి, శారదా మహిళా మండలి శేషమ్మ లకు అభినందన పురస్కారాలను అందజేసి ప్రశంశించి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో తెలుగుకోకిల భూదేవి చే పాడనా తెలుగు పాట, మన తెలుగు భాష, మన సంస్కృతి, మన దేశం, మన సామాజిక చైతన్యం పై పాటలు, లక్ష్మి చే "హాఫ్ హాఫ్ బెటర్ ఆఫ్" స్కెచ్ కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకున్నాయి.

## పోలింగ్ సరళిని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ ఫణిందర్ రెడ్డి



మక్తల్ , ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర)నారాయణ పేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో జరుగుతున్న ఎన్నికల పోలింగ్ సరళిని శనివారం రోజు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫణిందర్ రెడ్డి పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే .మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో 16 వార్డులకు గాను 15 వార్డుల్లో ఎన్నికలు పూర్తవుగా 6వ వార్డు అభ్యర్థి గత ఎన్నికల పోలింగ్ రోజుకు ముందు రోజు బిజెపి అభ్యర్థి ఎరుకలి మహాదేవప్ప ఆత్మహత్యకు పాల్పడడంతో ఎన్నిక వాయిదా పడింది.ఎన్నికల సంఘం ఆదేశాలతో తిరిగి ఇవాళ ఎన్నిక జరుగుతుంది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్యతో ఎన్నికల ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ నాగ శివ, మేనేజర్ ఖాదర్ ఖాన్,సిబ్బంది చెన్నకేశవ, రవితేజ తదితరులు పాల్గొన్నారు

### ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో త్రాగు నీరు లేక అంగోలుస్తున్న పేషంట్లు, వారి బంధువులు

భూపాలపల్లి విజన్ ఆంధ్ర ఏప్రిల్ 18 ఫొటోలో కనిపిస్తున్న రోగి తరుపున కుటుంబ సభ్యులు, బంధువులు. ఆస్పత్రిలో తాగునీరు సక్రమంగా లేకపోవడంతో ఆస్పత్రి ఆవరణలో ఉన్న మహిళా క్యాంటిన్ నుండి కొనుగోలు చేసి నీటిని తీసుకువెళ్తున్నారు. ఫొటో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వస్తే రోగాలు పోతాయని అనుకొని వస్తుంటారు. ఆర్ ఓ ప్లాంట్ పడాయిపోయి బూజు పట్టి పోవడం తో దాన్ని సిబ్బంది పట్టించుకోవడలో విఫలం చెందారు. అసలే ఎండలు మండుతున్నాయి భూపాలపల్లి కోల్ బెల్ట్ ప్రాంత కాబట్టి ఉష్ణోగ్రతలు 45డిగ్రీ లు దాటుతోండడం తో రోగులు, వారి బంధువులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు దహానికి తట్టుకోలేక పక్కనే ఉన్నట్టువంటి మహిళా క్యాంటీన్ లో నీటిని కొనుక్కొని తీసువాస్తున్నామని రోగి బంధువులు చెపుతున్నారు.భూపాలపల్లి జిల్లాలో కేంద్రంలో ఉన్నటువంటి 100 పడకల ఆసుపత్రి కి చుట్టుపక్కల జిల్లాల నుండే కాకుండా చత్తీస్గడ్ మహారాష్ట్ర బెల్లంపల్లి చెన్నూరు తదితర ప్రాంతాల నుండి రోగులు వచ్చి ఈ ఆసుపత్రిలో వివిధ రోగాలకు సంబంధించి చికిత్స చేయించుకునేందుకు వస్తుంటారు కానీ ఇక్కడ రోగులకు సంబంధించిన తాగునీటి విషయంలో ఇక్కడ అవలంబిస్తున్నటువంటి ప్రభుత్వ డాక్టర్లు మరియు వీటికి సంబంధించినటువంటి అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమైన చర్య ఇప్పటికైనా జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి వంద పడకల ఆసుపత్రిలో సమస్యలు వెంటనే పరిష్కరించే దిశలో ఇక్కడ ఉన్నటువంటి జిల్లా కలెక్టర్ గాని సంబంధించిన అధికారులు వెంటనే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని రోగి మరియు వారి కి సంబంధించిన బంధువులు కోరుకుంటున్నారు.

# సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి

### అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు

గద్వాల ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు అన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే సంక్షేమ వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ వారం పాటు నిర్వహించే ఆయా కార్యక్రమాల షెడ్యూల్ ఇప్పటికే ప్రకటించినందున దాని ప్రకారం నిర్వహించాలన్నారు. వసతి గృహాల విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయాలన్నారు. ఆయా వసతి గృహాల్లో మైనర్ రిపైర్స్



గుర్తించి ప్రతిపాదనలు చేసి పంపాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలపై, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కలిగించడమే కాక వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు.గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వీసీ అనంతరం అదనపు కలెక్టర్లు జిల్లా అధికారులతో మాట్లాడుతూ మండలాల ప్రత్యేక అధికారులు వారోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులకు సహకరించాలన్నారు. ఆయా వసతి గృహాల్లో ఉండే సమస్యలపై ఫోటోలు తీసి, పరిష్కరించాక కూడా ఫోటోలు తీసుకొని బిఫోర్, ఆఫ్టర్ ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల బ్యానర్లను తప్పకుండా ప్రదర్శిస్తూ షెడ్యూల్ ప్రకారం ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ ల సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, డిడబ్ల్యూఓ సునంద, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేలా బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.మల్దకల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో శనివారం జిల్లా కలెక్టర్ బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉదయం అల్పాహారం కూడా అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. మల్దకల్ జడ్పీహెచ్ఎస్ పీఎం శ్రీ పాఠశాలగా గుర్తింపు పొందినందున ఇక్కడ ప్రవేశాలు పొందే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్, పాఠశాల అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి కళాశాల విద్యార్థులను సన్మానించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి




వనపర్తి జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 18: ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో వనపర్తి జిల్లా లోని జాగృతి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మొదటి బైపిసి లో ఉజ్మా హజారా 438/440 మార్కులతో రెండోవ ర్యాంకు ద్వితీయ బైపిసి లో అనుష్ఠ 994/1000 మార్కులతో ఉమ్మడిజిల్లా 1ర్ ర్యాంకును సాధించి మరొకసారి వనపర్తిలో ప్రతిభ కనబరిచారనీ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ జాగృతి కళాశాలకు వెళ్లి రాష్ట్ర ర్యాంకర్లను సన్మానించారు. అయ్యగారి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి మార్కులతో, రాష్ట్ర ర్యాంకులను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మొదటి ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నందుకు జాగృతి కళాశాల విద్యార్థులను అభినందించారు.అగ్రగామిగా నిలవడం జరిగిందని కొనియాడారు. జిల్లాలో ఇంటర్ విద్యలో మార్కులతో పాటు, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా జాగృతి కళాశాల నిలవడం ఎంతో సంతోషంగా ఉందని జాగృతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్, యజమాన్య సభ్యులు భాస్కర్, శ్యామ్ కుమార్ , సత్యనారాయణ అభినందించారు. స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గోపినాథ్ ఆచార్య వెండి పెన్నులు, తెలంగాణ చరిత్ర పోటీ పరీక్షల పుస్తకాలు బహుకరించారు. కార్యక్రమంలో లోకనాథ్ రెడ్డి, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, నక్క మహేష్ యాదవ్ 30 వ వార్డ్ దీజీూ అభ్యర్థి, గోపినాథ్ ఆచార్య, కొమ్ము శ్రీను, పవన్, పెద్దిరాజు, చెన్నరాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

# మానేరు పై బ్రిడ్జి నిర్మాణానికి వేగంగా ఇంజనీర్ల సర్వేలు

### కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం
### యాస్వాడ క్వార్టర్స్ నుండి సప్తగిరి కాలనీ వరకు మొదటి ప్రాధాన్యం
### గన్నేరువరంఎలగందుల ఖిల మధ్యల రెండో ప్రాధాన్యం
### గణనీయంగా దూరం తగ్గే అవకాశం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18యాస్వాడ నప్తగిరి కాలనీలనుఅనుసంధానించేలా మొదటి ప్రాధాన్యంగన్నేరువరం, ఎలగందుల ఖిల్లా, ఖాజీపూర్ గెస్ట్ హౌస్ ప్రాంతాలను అనుసంధానించేలా రెండో ప్రాధాన్యంతో మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణానికి చర్యలువేగంపుంజుకున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఇంజనీరింగ్ విభాగం అధికారులు గత వారం రోజులుగా చురుకుగా సర్వేలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల హామీగా ఇచ్చిన మాటనునిలబెట్టుకునేందుకు మంత్రి కార్యాచరణను ప్రారంభించడంతో స్థానిక ప్రజల్లోఆశలుచిగురిస్తున్నాయి.మొదట గన్నేరువరం హనుమాన్ దేవాలయం వద్ద నుంచి ఎలగందుల ఖిల్లా వరకు బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదించగా, నదీ ప్రవాహం, భౌగోళిక పరిస్థితులు దృష్ట్యా దూరం ఎక్కువగా ఉండటం వల్ల మార్పులుపరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో యాస్వాడ గ్రామ క్వార్టర్స్ నుంచి చింతకుంట లేదా కరీంనగర్ నగరంలోని నప్తగిరి కాలనీ వరకు అనుసంధానించే మార్గాన్ని అధికారులు ప్రాధాన్యంగాతీసుకున్నారు. దీనిపై సాంకేతికంగా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తూ సర్వేలు కొనసాగుతున్నాయి.ప్రజల కష్టాలకు చెక్ప్రస్తుతం కరీంనగర్ నుంచి గన్నేరువరం వైపు వెళ్లాలంటే లోయర్ మానేరు చుట్టూ తిరిగి హైదరాబాదు రహదారి ద్వారా సువూరు 40 కిలోమీటర్లుప్రయాణించాల్సి వస్తోంది. అలాగే వెంకట్రావుపల్లి మార్గం ద్వారా వెళ్లినా దాదాపు 36 కిలోమీటర్ల దూరం ప్రయాణం తప్పదు. గత నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు జిల్లా కేంద్రానికి చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఎమర్జెన్సీల్లో ప్రాణాధారంప్రతిపాదిత బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే గన్నేరువరం, ఇల్లంతకుంట బెజ్జంకి తదితర మండలాల ప్రజలకు కరీంనగర్ చేరుకోవడం ఎంతో సులభమవుతుంది. ప్రస్తుతం 35-40 కిలోమీటర్ల దూరం ఉండగా, బ్రిడ్జి నిర్మాణంతో 6 నుంచి 7 కిలోమీటర్లకు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవల కోసం జిల్లా కేంద్రానికి త్వరగా చేరుకునే వీలుండటంతో ఈ ప్రాజెక్ట్ ప్రాణాధారంగామారనుంది .పలుమండలాలకు కలసివచ్చే ప్రాజెక్ట్ ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే గన్నేరువరం మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు లాభం చేకూర నున్నడంతో పాటు జిల్లా కేంద్రం నుండి హైదరాబాదు సునాయాసంగా వెళ్లడానికి కూడా ఈ రహదారి ప్రజలకుచాలాఉపయోగపడుతుంది. జిల్లా కేంద్రంతో నేరుగాఅనుసంధానంఏర్పడటంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ఆర్థిక కార్యకలాపాలు కూడా వేగం అందుకునే అవకాశం ఉంది.సర్వేలు తుది దశకుఇంజనీర్లు భూభాగ స్వభావం, నీటి మట్టం, బ్రిడ్జి పొడవు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తుది నివేదిక సిద్ధంచేస్తున్నారు.త్వరలోనే ప్రాజెక్ట్కు రూపురేఖలు ఖరారై, పనులు ప్రారంభమయ్యే అవకాశముందనిఅధికారులుసూచిస్తున్నారు .మొత్తానికి, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఈ బ్రిడ్జి నిర్మాణం సాకారం అయితే ప్రజల ప్రయాణ కష్టాలు గణనీయంగా తగ్గి, ప్రాంతీయ అభివృద్ధికి దోహదం చేయనుంది. ఈ బ్రిడ్జి నిర్మాణం గనక పూర్తి అయితే కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేరు చరిత్రలో నిలిచిపోనుంది

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి.ఏప్రిల్ 18: (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం లో భాగంగా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో ~ాతీతీఅజవ-~ాశ్రీఅజవ అనే థీమ్ తో ఏప్రిల్ 13 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా భద్రత అవగహన మరియు అమలు కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు మాదాపూర్ డివిజన్ పరిధిలోని బుట్ట కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమంలో డీసీపీ రితీ రాజ్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ హన్మంత రావు ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేకర్ రెడ్డి మాదాపూర్ శ్రీధర్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన పీఏసీ చైర్మన్ఈ సందర్భంగా మాట్లాడుతూ Arrive` Aliva అనే థీమ్ నినాదం గమ్యస్థానానికి చేరుకోవడం"హాలేదాహా"జీవించి చేరుకోవడం"హాఅని అర్థం.హాఇది ప్రధానంగా రోడ్డు భద్రత (Road Safety) కోసం ఉపయోగించే నినాదం. వేగం, మద్యం మత్తు, మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల జరిగే మరణాలను తగ్గించి, వాహనదారులు సురక్షితంగా ఇంటికి చేరుకోవాలనే ఉద్దేశంతోహాతెలంగాణ రాష్ట్రవ్యాప్తంగాహాఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో సిఐ కృష్ణ ప్రసాద్, సిఐ సురేష్, సిఐ శ్రీధర్ మరియు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# టీసీసీబీఈఏ పిలుపు మేరకు మెదక్ జిల్లా యూనిట్ డి.సి.సి. బ్యాంకు ఉద్యోగులు ఆందోళన

### ఇన్సెంటివ్ ఇచ్చి తీసుకోవడం విరమించుకోవాలని బ్యాంక్ ఉద్యోగస్తుల డిమాండ్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 18సిద్దిపేట జిల్లా: ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రంలో గల జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఉద్యోగస్తులు అహర్నిశలు కష్టపడి,ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ బ్యాంకు అభివృద్ధికి పాటుపడుతున్న మమ్మల్నివ్యాపారాభివృద్ధికోసం ,బ్యాంక్ పని వేళలకు అతీతంగా అహర్నిశలు కృషిచేసి, తమ శ్రమతో బ్యాంక్ ను ఎంతగానో అభివృద్ధిని సాధించామని తెలిపారు. అట్టి కృషిని గుర్తించిన మేనేజ్మెంట్ మరియు పాలకవర్గం ఆమోదంతో గత సంవత్సరాలకు ఇన్సెంటివ్ మంజూరుచేయబడింది. అయితే హెచ్ ఎల్ సి సమావేశంలో ఉద్యోగుల జీతాల నుండి చెల్లించిన ఇన్సెంటివ్, ఇన్సెంటివ్ పై చెల్లించిన ఇన్కమ్ టాక్స్ను పరిగణలోకి తీసుకోకుండా తిరిగి వసూలు చేయాలనే నిర్ణయం ఉద్యోగులకు తీవ్రమైన ఆర్థిక, మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారు అని, ఈ నిర్ణయం ఉద్యోగుల కృషిని, గౌరవాన్ని అవమానించే చర్యగా భావిస్తున్నాము అని తెలిపారు. అందువల్ల, డిసిసిబి ఉద్యోగులకు మంజూరైన



ఇన్సెంటివ్ / ఎక్స్గ్రేషియా రికవరీ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలనిమెదక్ జిల్లా యూనిట్ యూనియన్ఈ రోజు ఉద్యోగుల ఐక్యతను చాటుతూ బ్యాడ్జ్ ధరించి భోజన విరామ సమయంలో నినాదాలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, కార్యదర్శి పవన్, రాష్ట్రనాయకులు కొండల్రెడ్డి వెంకటేశం, రాజు, రమేష్మరియు జిల్లాలోని వివిధకేడర్ ఉద్యోగులు పాల్గొని నిరసన తెలిపారు.

### మొక్కజొన్న కేంద్రాలు ప్రారంభించేందుకు ఉత్తర్వులు జారీ

### మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ తహిమినా

వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో ఐదు (5) మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించేందుకు ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ తహిమినా తెలిపారు. జిల్లాలో మొక్కజొన్న కేంద్రాల ఏర్పాటు నిమిత్తం రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవతో వ్యవసాయ సహకార మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లాలోని పీఏసీఎస్ ధారూర్, పీఏసీఎస్ పూడూర్, డీసీఎంఎస్ వికారాబాద్, డీసీఎంఎస్ తాండూర్,డీసీఎంఎస్ పరిగి మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని ఆమె తెలిపారు. ధారూర్, పూడూరు , తాండూర్ లలో ఇప్పటికే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని ఆమె తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. మొక్కజొన్న కనీస మద్దతు ధర క్వింటాల్కు రూ. 2400/- గా ఉంది. ఆర్థిక, గణాంకాల శాఖ ఇచ్చిన అంచనాల ప్రకారం ఎకరానికి 26.50 క్వింటాళ్లను పరిగణనలోకి తీసుకుని కొనుగోలు జరుగుతోందని ఆమె తెలిపారు.రైతులు తమ మొక్కజొన్నను అధీకృత కొనుగోలు కేంద్రాలకు విక్రయించి, కనీస మద్దతు ధరను పొందాలని ఆమె సూచించారు.

## జోనల్ కమిషనర్ తో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పిఏసి చైర్మెన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి. ఏప్రిల్ 18; (విజన్ ఆంధ్ర)మాదాపూర్ సర్కిల్ మరియు ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్ల పరిధిలో గల పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కూకట్పల్లి జోన్ జోనల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన పిఏసి చైర్మన్ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదాపూర్ సర్కిల్ మరియు ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, తెలిపారు


**తెలంగాణ ప్రభుత్వము**
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (రెవెన్యూశాఖ)**
**కరీంనగర్**
**(ఫారం-6)**
(ప్రాథమిక ప్రకటన)

(భూసేకరణ, పునరుపాధి,పునరావాస,కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము-2013, కేంద్ర చట్టము నెం.30/2013)యొక్క సెక్షన్ 11(1) మరియు రూల్ 19 సబ్ రూల్ (1)ను అనుసరించి)

ప్రో.నెం.జి1/1033/2026 తేది: 13.04.2026

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టరు,కరీంనగర్ గారి ఆదేశాను సారము దిగువ నిర్దిష్టపరిచిన గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామ పరిధిలో గల ఈ దిగువ షెడ్యూలు నందు చూపబడిన ఎ.(6-01) గుం.ల భూమి (1)4-ఆర్ మైనర్ ఆఫ్ డి1 ఆఫ్ ఎల్.ఎం.సి.కి.మీ.0.000 నుండి 0.500 వరకు (విస్తీర్ణము 2.14 1/2) మరియు (2)5-ఆర్ మైనర్ ఆఫ్ డి1 ఆఫ్ ఎల్.ఎం.సి.కి.మీ 0.300 నుండి 1.000 (విస్తీర్ణము 3.26 1/2) వరకు కాలువను త్రవ్వుట కొరకు ప్రజా ప్రయోజనార్థమై అనగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్,స్టేజ్-II,ఫేజ్-I క్రింద మరియు అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్,కరీంనగర్ గారు భావిస్తున్నందున భూసేకరణ పునరుపాధి,పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము-2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ ఉత్తర్వు నెం.47,ఐ& సిఏడి (ఎల్.ఎ.ఆర్ & ఆర్/ఎ2),శాఖ తేది: 25-07-2017 ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ,స్టేజ్-II ఫేజ్-Iను భూసేకరణ చట్టము, 2013 (30/2013)లోని చాప్టర్-II & III లలోని నిబంధనల నుండి మినహాయింపు ఇస్తూ ఆదేశాలను జారీ చేసినారు.

కావున కరీంనగర్ జిల్లాలో గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ గ్రామ పరిధిలో గల ఎక్కువ లేదా అంతకంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న భూమి ప్రామాణిక కొలతలు విస్తీర్ణం ఎ.(6-01) గుం.ల భూమి యొక్క వివరములతో ఈ క్రింద చూపిన విధముగా ప్రాథమిక నోటిఫికేషన్ జార చేయనైనది.

**షెడ్యూల్**

గ్రామము: నాగిరెడ్డిపూర్ మండలం: గంగాధర జిల్లా: కరీంనగర్

| సర్వే నెం | భూమి రకం (మెట్ట/తరి & భూమి విధం (పట్టా/ ప్రభుత్వ ఇనాం మొ) | భూసేకరణ చేయు విస్తీర్ణం (ఎకరము గుం.లలో) | పట్టాదారుల(ల) పేరు (లు) తండ్రి/ భర్త పేరుతో సహా | అనుభవదారు (ల)పేరు(లు) తండ్రి/భర్త పేరుతో సహా | ఇతర వివరములు (నిర్మాణములు) చెట్లు, వగైరా) |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 4- ఆర్ మైనర్ ఆఫ్ డి1 ఆఫ్ ఎల్.ఎం.సి.కి.మీ.0,000 నుండి 0.500 | | | | | |
| 49 | పట్టా/ తరి | 0.07 1/2 | మొగిలిపాలెం మల్లయ్య (రాజమల్లు) మొగిలిపాలెం రాజేశ్వరి (మల్లయ్య) న్యాలకొండ వెంకట్రావు (రాఘవరెడ్డి) మొగిలిపాలెం అంజయ్య (లక్ష్మయ్య) మొగిలిపాలెం శ్రీనివాస్(లక్ష్మయ్య) | మొగిలిపాలెం మల్లయ్య (రాజమల్లు) మొగిలిపాలెం రాజేశ్వరి (మల్లయ్య) న్యాలకొండ వెంకట్రావు (రాఘవరెడ్డి) మొగిలిపాలెం అంజయ్య (లక్ష్మయ్య) మొగిలిపాలెం శ్రీనివాస్ (లక్ష్మయ్య) | లేవు |
| 50 | పట్టా/ తరి | 0.09 | మొగిలిపాలెం మల్లవ్వ (రాజయ్య) మొగిలిపాలెం మల్లేశం (రాజయ్య) మొగిలిపాలెం మహేష్ (రాజయ్య) మొగిలిపాలెం మల్లవ్వ | మొగిలిపాలెం మల్లవ్వ (రాజయ్య) మొగిలిపాలెం మల్లేశం (రాజయ్య) మొగిలిపాలెం మహేష్ (రాజయ్య) మొగిలిపాలెం మల్లవ్వ | లేవు |
| 51 | పట్టా/ తరి | 0.07 | (రాజయ్య) మొగిలిపాలెం గంగయ్య (భూమయ్య) మొగిలిపాలెం మల్లేశం (రాజయ్య) మొగిలిపాలెం మహేష్ (రాజయ్య) బందరి కొమురయ్య (వెంకటి) | (రాజయ్య) మొగిలిపాలెం గంగయ్య (భూమయ్య) మొగిలిపాలెం మల్లేశం (రాజయ్య) మొగిలిపాలెం మహేష్ (రాజయ్య) బందరి కొమురయ్య (వెంకటి) | లేవు |
| 52 | పట్టా/ మెట్ట | 0.22 | గుంటి కొమురయ్య (కొమురయ్య) ఐత్త గంగయ్య (అంజయ్య) బందరి మల్ల గౌడ్(కొమురయ్య కట్ల శ్రీనివాస్ (మల్లయ్య) పంజల రవి (చిన్నమల్లయ్య) కట్ల మల్లయ్య (రాజయ్య) ఎగుర్లా మహేందర్ (కొమురయ్య) బండారి శ్రీనివాస్ (లక్ష్మి రాజం) గుంటి హరీష్ (ఐలయ్య) గుంటి అంజయ్య (రాజయ్య) బందరి శ్రీధర్ (లక్ష్మిరాజం) గుంటి రమేష్ (కొమురయ్య) గుంటి కొమురయ్య (కొమురయ్య) | గుంటి కొమురయ్య (కొమురయ్య) ఐత్త గంగయ్య (అంజయ్య) బందరి మల్ల గౌడ్(కొమురయ్య కట్ల శ్రీనివాస్ (మల్లయ్య) పంజల రవి (చిన్నమల్లయ్య) కట్ల మల్లయ్య (రాజయ్య) ఎగుర్లా మహేందర్ (కొమురయ్య) బండారి శ్రీనివాస్ (లక్ష్మి రాజం) గుంటి హరీష్ (ఐలయ్య) గుంటి అంజయ్య (రాజయ్య) బందరి శ్రీధర్ (లక్ష్మిరాజం) గుంటి రమేష్ (కొమురయ్య) గుంటి కొమురయ్య (కొమురయ్య) | లేవు |
| 53 | పట్టా/ మెట్ట | 1.05 | ఐత్త గంగయ్య (అంజయ్య) గుణుకొండ మల్లయ్య (రాజయ్య) ముచ్చే లచ్చమ్మ (నారాయణ) కట్ల శ్రీనివాస్ (మల్లయ్య) ముచ్చే నర్సయ్య (నారాయణ) ముచ్చే శంకరయ్య (నారాయణ) కట్ల మల్లయ్య (రాజయ్య) ముచ్చే సుధాకర్ (నారాయణ) వగైరా (మొహ్రా) ముచ్చే శంకరమ్మ (లక్ష్మయ్య) నీటిపారుదల ప్రాజెక్టులు గుంటి కొమురయ్య (కొమురయ్య) | ఐత్త గంగయ్య (అంజయ్య) గుణుకొండ మల్లయ్య (రాజయ్య) ముచ్చే లచ్చమ్మ (నారాయణ) కట్ల శ్రీనివాస్ (మల్లయ్య) ముచ్చే నర్సయ్య (నారాయణ) ముచ్చే శంకరయ్య (నారాయణ) కట్ల మల్లయ్య (రాజయ్య) ముచ్చే సుధాకర్ (నారాయణ) వగైరా (మొహ్రా) ముచ్చే శంకరమ్మ (లక్ష్మయ్య) నీటిపారుదల ప్రాజెక్టులు గుంటి కొమురయ్య (కొమురయ్య) | లేవు |
| 170 | పట్టా/ మెట్ట | 0.04 | మొగిలిపాలెం రాజేశం(రాజయ్య) బెల్లాపు శ్రీనివాస్ (నరసయ్య) కట్ల మల్లయ్య (రాజయ్య) గుంటి లక్ష్మి (కొమురయ్య) మొగిలిపాలెం రాధ (రాజేశం) నీటిపారుదల ప్రాజెక్టులు | మొగిలిపాలెం రాజేశం(రాజయ్య) బెల్లాపు శ్రీనివాస్ (నరసయ్య) కట్ల మల్లయ్య (రాజయ్య) గుంటి లక్ష్మి (కొమురయ్య) మొగిలిపాలెం రాధ (రాజేశం) నీటిపారుదల ప్రాజెక్టులు | లేవు |
| మొత్తం పరిధి | | 2.14 1/2 | | | |
| 5-ఆర్ మైనర్ ఆఫ్ డి1 ఆఫ్ ఎల్.ఎం.సి.కి.మీ.0.300 నుండి 1.000 | | | | | |
| 182 | ప్రభుత్వ/ మెట్ట | 1.02 | నీటిపారుదల ప్రాజెక్టులు వగైరా (మొహ్రా) | నీటిపారుదల ప్రాజెక్టులు వగైరా (మొహ్రా) | లేవు |
| 183 | పట్టా/ మెట్ట | 0.23 | ర్యాగల్ల రాజయ్య (ఎల్లయ్య) ర్యాగల్ల నర్సయ్య (ఎల్లయ్య) వగైరా (మొహ్రా) నీటిపారుదల ప్రాజెక్టులు | ర్యాగల్ల రాజయ్య (ఎల్లయ్య) ర్యాగల్ల నర్సయ్య (ఎల్లయ్య) వగైరా (మొహ్రా) నీటిపారుదల ప్రాజెక్టులు | లేవు |
| 184 | పట్టా/ మెట్ట | 0.14 1/2 | ర్యాగల్ల రాజయ్య (ఎల్లయ్య) ర్యాగల్ల నర్సయ్య (ఎల్లయ్య) ర్యాగల్ల సంపత్ (ధర్మయ్య) ర్యాగల కనుకయ్య (ధర్మయ్య) ర్యాగల్ల రవి (ధర్మయ్య) నీటిపారుదల ప్రాజెక్టులు | ర్యాగల్ల రాజయ్య (ఎల్లయ్య) ర్యాగల్ల నర్సయ్య (ఎల్లయ్య) ర్యాగల్ల సంపత్ (ధర్మయ్య) ర్యాగల కనుకయ్య (ధర్మయ్య) ర్యాగల్ల రవి (ధర్మయ్య) నీటిపారుదల ప్రాజెక్టులు | లేవు |
| 185 | పట్టా/ మెట్ట | 0.08 1/2 | ర్యాగల్ల రాజయ్య(ఎల్లయ్య) వగైరా (మోహ్రా) నీటిసారుదల ప్రాజేక్టులు | ర్యాగల్ల రాజయ్య(ఎల్లయ్య) వగైరా (మోహ్రా) నీటిసారుదల ప్రాజేక్టులు | లేవు |
| 186 | పట్టా/ మెట్ట | 0.03 1/4 | పంజాల మల్లేశం (ఎల్లగౌడ్) పంజాల శారద (మల్లేశం) పంజాల అజయ్ (మల్లేశం) గిట్టవేని చందు (లచ్చయ్య) | పంజాల మల్లేశం (ఎల్లగౌడ్) పంజాల శారద (మల్లేశం) పంజాల అజయ్ (మల్లేశం) గిట్టవేని చందు (లచ్చయ్య) | లేవు |
| 188 | పట్టా/ మెట్ట | 0.14 1/4 | పంజాల మల్లేశం(ఎల్లగౌడ్) పంజాల శారద (మల్లేశం) పంజాల ఓంకార్ (రవి) పంజాల పూర్ణచందు(రవి) పంజాల వజ్రమ్మ (లింగయ్య) గిట్టవేని చందు (లచ్చయ్య) నీటిపారుదల ప్రాజెక్టులు | పంజాల మల్లేశం(ఎల్లగౌడ్) పంజాల శారద (మల్లేశం) పంజాల ఓంకార్ (రవి) పంజాల పూర్ణచందు(రవి) పంజాల వజ్రమ్మ (లింగయ్య) గిట్టవేని చందు (లచ్చయ్య) నీటిపారుదల ప్రాజెక్టులు | లేవు |
| 189 | పట్టా/ మెట్ట | 0.01 | పంజాల ఆంజనేయులు (రాజారాం) పంజాల రాజయ్య (లచ్చయ్య) నీటిపారుదల ప్రాజెక్టులు | పంజాల ఆంజనేయులు (రాజారాం) పంజాల రాజయ్య (లచ్చయ్య) నీటిపారుదల ప్రాజెక్టులు | లేవు |
| మొత్తం పరిధి | | 3.26 1/2 | | | |
| మొత్తం | | 06.01 | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి,పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము-2013,సెక్షన్ 11(1) ప్రకారము,సంబంధిత భూ యాజమాను లందరికి తెలియజేయుటకు గాను జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్,కరీంనగర్ మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ మరియు ఆర్ & ఆర్ ,నీటి పారుదల ప్రాజెక్ట్ కరీంనగర్ గారి కార్యాలయములందు ఉంచడమైనది. ఇట్టిది సంబంధిత వ్యక్తులు,ఏదైన పని దినములందు కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/జిల్లా కలెక్టరు, కరీంనగర్ మరియు భూసేకరణ అధికారి/ ప్రత్యేక ఉప కలెక్టర్,భూసేకరణ మరియు ఆర్ & ఆర్ ,నీటి పారుదల ప్రాజెక్ట్ కరీంనగర్ గారులు గాని, వారి సిబ్బంది ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో యేదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారము,భూమిని త్రవ్వడానికి లేదా భూ స్వరూపం తెలుపు బోర్ వేయడానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనయినది.

సదరు చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి,సేకరణకు ప్రతిపాదించిన భూములందు జిల్లా కలెక్టర్,కరీంనగర్ గారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా,ఇట్టి ప్రాథమిక ప్రకటన జారి చేసిన తేది నుండి,షెడ్యూలులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు/ తాకట్లకు సంబంధించి చర్యలు చేపట్టరాదు.

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ అనంతరం పైన చూపిన భూములలో,వ్యవసాయ బావిలో ఎలాంటి సంబంధము ఉన్న వ్యక్తులైన భూసేకరణ పై సెక్షన్ 15(1) ప్రకారం అభ్యంతరములు ఉన్నచో ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలోగా జిల్లా కలెక్టర్,కరీంనగర్ గారికి/ ప్రత్యేక ఉప కలెక్టర్,భూసేకరణ మరియు ఆర్ & ఆర్ ,నీటి పారుదల ప్రాజెక్ట్ కరీంనగర్ గారికి లిఖిత పూర్వకముగా తెలియచేసుకొవచ్చును.

భూసేకరణ అధికారి & ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ మరియు ఆర్ &ఆర్,నీటి పారుదల ప్రాజెక్ట్ కరీంనగర్ | అదనపు కలెక్టర్ కరీంనగర్ | జిల్లా కలెక్టర్ కరీంనగర్

DIPR RO.No. 83-LA/PP/ADVT/PUB/2025-26, dt:18.04.2026

# కొత్తగూడెంలో ఇసుక పడవల జోరు

**రాత్రింబవళ్ళు పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో అక్రమ రవాణా**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**స్యాండ్ రీచ్ పాయింట్ లో భద్రత కరువు.**

**(బుజ్జగింపులు తప్ప చర్యలు శూన్యం**

అనంతగిరి, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర):అక్రమ రవాణాకు అడ్డాగా మారిన సాండ్ రిచ్ పాయింట్ అయిన కొత్తగూడెం గ్రామంలో రోడ్లు వేస్తున్నామని ఇసుక వాడకం కేవలం ప్రభుత్వ పనుల కోసమే అంటూ పలువురు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. అనుమతులు లేకపోయినా అక్రమంగా ఇసుకను మండల వ్యాప్తంగా గ్రామాలకు రవాణా చేస్తున్నారు. మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ఇసుక రవాణా తీరు దుమారం లేపుతుంది.మండల పరిధిలోని పాలేరు వాగు పరివాహక ప్రాంతం అయిన కొత్తగూడెం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా అక్రమంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఇసుక రవాణా కొరకు ప్రభుత్వ పనుల నిమిత్తం అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను ఇతర గ్రామాల్లో అమ్ముకుంటూ వ్యాపారం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలుమార్లు అధికారులు ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరి అంటూ చెప్పుకొచ్చిన కూడా ఫలితం శూన్యంగా మారింది. రెవెన్యూ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతులు లేకపోయినా ఆ గ్రామంలో మాత్రం భారీ పడవలతో వాగు లోతుభాగం నుండి ఇసుకను వెలికితీస్తూ ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు.ఈ అక్రమాలకు పాల్పడిన వారికి కొందరు ప్రజాప్రతినిధులే దగ్గరుండి మరి సహకరిస్తున్నట్టు కూడా సమాచారం. ఈ తరహా లోనే గత కొద్ది నెలలుగా ఇదే వ్యవహార శైలి నడుస్తోంది. అనుమతుల పేరుతో అక్రమ ఇసుక రవాణా చేస్తూ ఇష్టానుసారంగా ఇసుకను తరలిస్తున్నారు. ఖమ్మం సూర్యాపేట జిల్లాల సరిహద్దుగా ఉన్నటువంటి పాలేరు వాగులో ఇసుక తవ్వకాలు ఇష్టానుసారంగా జరుగుతున్నాయి.గతంలో ఒకటి రెండు ట్రిప్పులకు అనుమతులు పొంది ఆ పత్రాలతో పదుల సంఖ్యలో ఇసుక రవాణా చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. మరికొందరు మాత్రం నూతన గృహ అవసరాలకు అని చెప్పుకుంటూ స్థానిక పంచాయతీ కార్యదర్శి అనుమతి లేకుండా టన్నుల కొలది ఇసుకను డంపుగా చేసుకొని ట్రాక్టర్ల ద్వారా రాత్రి వేళల్లో రవాణా చేస్తున్నట్టు కూడా తెలుస్తోంది. ఇందుకుగాను



ఒక్కొక్క ట్రిప్పు కు వేల రూపాయల ధరలు కేటాయించి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ పనులు పేరుతో అనుమతులు పొంది అనుమతి రుసుం చెల్లించకుండా పని ఒకరిది ఫలితం మరొకరికి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. దీనికి ఓ అధికారి అనుమతి పేరుతో ఒక్క ట్రిప్పు కు గానూ కొంత మొత్తాన్ని వసూలు చేస్తూ పత్రాలు మంజూరు చేస్తున్నట్టు సమాచారం. ఈ తరహాలోనే ఓ గ్రామంలో వాగు గుండ రాత్రి వేళల్లో పడవల సహాయంతో ఇసుకను తరలించి డంపులుగా చేసుకొని తరలిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. భారీ పడవల సాయంతో ఇసుకను వెలికితీయడంతో భూగర్భ జలాలు ఇంకిపోతూ వాగుకు అనుసంధానమైన పంట భూములకు నీరు అందని పరిస్థితులు కూడా పరిస్థితులు కూడా దాపరించాయి. నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్ల రాకతో వాగు వెంబడి రహదారులు నిత్యం రద్దీగా మారుతున్నాయి. తెల్లవారుజామున ఇసుకను ఇతర గ్రామాలకు చాటుమాటున అడ్డదారులలో గమ్యానికి చేరుస్తున్నారు. ఈ విషయంపై రెవిన్యూ అధికారులు నిఘా ఉంచిన కూడా పూర్తిస్థాయిలో ఈ అక్రమ ఇసుక రవాణాను అరికట్టే చర్యలు జరగడం లేదు. సాండ్ రీచ్ పాయింట్ గా ఉన్న గ్రామంలో అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు ఓ రెవెన్యూ అధికారిని నియమించిన కూడా ఫలితం లేదు. ఈ క్రమంలో భారీ ఎత్తున అనుమతులు లేకపోయినా కూడా ఇసుక రవాణా జరుగుతుండడంతో అధికారులకు కనుసన్న లోనే ఈ తతంగం జరుగుతుందా అనే అనుమానం కూడా లేకపోలేదు. మండల వ్యాప్తంగా సాండ్ రిచ్ పాయింట్ గా ఉన్న ఆ ప్రాంతంలోనే అక్రమ ఇసుక రవాణా అరికట్టకపోవడంతో పలు అనుమానాలు లేవనెత్తాయి. దీనికి తోడు మైనింగ్ అధికారులు కూడా ఇంతవరకు ఈ విషయంపై నోరు మెదపకపోవడం విడ్డూరం. కొందరు సంబంధిత అధికారులకు ఈ అక్రమ రవాణా విషయమై సమాచారం ఇచ్చినా కూడా సంబంధిత అధికారులు నామకార్థంగా ఆ ప్రాంతానికి వచ్చి తిరిగి ఆ విషయంపై చర్యలు చేపట్టడం లేదనే వార్త వినిపిస్తుంది. ఇసుక రవాణాకు అడ్డాగా మారిన కొత్తగూడెం గ్రామంలో అనుమతితోనే ప్రభుత్వ పనులు అవసరాలకు మాత్రమే ఇసుకను వాడుకోవలసి ఉండగా ఇలా భారీ పడవలతో భూగర్భ జలాలకు గండి కొట్టే విధంగా జరుగుతున్న చర్యలపై అధికారులు ఇప్పటికైనా ముమ్మర చర్యలు చేపట్టాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.వాగు పరివాహక ప్రాంతాల్లో స్థానికులైన ప్రజలు వారి అవసరాలకు మాత్రమే ఇసుకను వాడుకోవాల్సిన పరిస్థితి ఉన్న కూడా ఇతర గ్రామాల వారు కూడా ఆ గ్రామాల్లో అనుమతులు లేకపోయినా ఇసుక దందా కొనసాగిస్తున్నారు. ఈ విషయంపై అధికారుల కట్టడి అనేది ఆ కొద్ది రోజులకు మాత్రమే పరిమితమైపోయింది. మరల ఇదే తీరుగా ఇసుక వ్యాపారం నడుస్తూనే ఉంది. దీనికి తోడు కొందరు ప్రజాప్రతినిధులు తమ సొంత ట్రాక్టర్లతో ఇసుకను తోలుకుంటూ వ్యాపారం చేస్తున్నట్టు కూడా సమాచారం. మరికొందరు నాయకులు ఈ అక్రమ ఇసుక రవాణాకు సపోర్టుగా వ్యవహరిస్తున్నట్లు కూడా పలు ఆరోపణలు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. దగ్గరుండి వారే రెవెన్యూ కార్యాలయం నుండి అనుమతులు కూడా ఇప్పిస్తున్నట్లు బోగట్ట ఉంది. సంవత్సరాల తరబడి వాగులో ఇసుక తవ్వకాలు జరపడంతో లోతట్టు ప్రాంతాలుగా ఏర్పడి భూగర్భ జలాలు అడుగంటి పోతున్న పరిస్థితులు కూడా లేకపోలేదు. దీంతో వాగు పై ఆధారపడిన రైతులు నివ్వెరపై ఎవరినీ ప్రశ్నించాలో తెలియక అయోమయ స్థితిలో ఉన్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా దందా ఇంత జరుగుతున్న అధికారులకు తెలియకపోదా అన్నట్టుగా మండల ప్రజలు పెదవిరుస్తున్నారు. గ్రామ రెవెన్యూ లో భాగమైన పాలేరు వాగును అక్రమ తవ్వకాలతో అనుమతుల పేరుతో భూగర్భ జలాలకు గండి కొట్టే విధంగా జరుగుతున్న చర్యలను అధికారులు అరికట్టే విధంగా చొరవను చూపించాలని పూర్తిస్థాయిలో వారి ఆగడాలకు అడ్డుకట్ట వేసే విధంగా అధికారులు పూనుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రక్తదాతల సేవ స్ఫూర్తి అభినందనీయం

**జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ దివాకర టి.ఎస్**



ములుగు ఏప్రిల్ 18;విజన్ ఆంధ్ర ప్రతినిధిశనివారం :ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ –టి జి ఓ అసోసియేషన్, టీఎన్జీవో యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ దేవాలయ సమీపంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక నిండు ప్రాణాన్ని నిలబెడుతుందని, రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమంగా చూడకూడదని, అది ఒక గొప్ప సామాజిక సంస్కృతిగా మారాలని ఉద్ఘాటించారు. జీవితాలను కాపాడే మహత్తర సేవలో భాగంగా ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తం అందుబాటులో ఉండడం అత్యవసర చికిత్స లలో ఎంతో కీలకమని, ముఖ్యంగా ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, అత్యవసర వైద్య సేవల సమయంలో రక్తదానం ప్రాణదాతగా నిలుస్తుందని అన్నారు.జిల్లాలోని ప్రజలు,ఉద్యోగులు, ఉపాధ్యాయులు,యువత, పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులు రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు.

## కాళేశ్వరం మెడిగడ్డ ప్రాజెక్టు ను సందర్శించిన బి ఆర్ ఎస్ నేతలు

మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్ట్ సందర్శించిన బిఆర్ఎస్ నేతలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా విజన్జి ఆంధ్ర 18ఏప్రిల్ జిల్లాలో రైతుల కల్పతరువు కాళేశ్వరం ప్రాజెక్ట్ ని సందర్శించిన ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నేతలు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణా రెడ్డి,తాటికొండ రాజయ్య, దాస్యం వినయ్ భాస్కర్, శంకర్ నాయక్, పుట్ట మధుకర్ మరియు బిఆర్ఎస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు.

## రైతు భరోసా విడుదల కార్యక్రమం విజయవంతం చేయాలి

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




మంథని ఏప్రిల్–18(విజన్ ఆంధ్ర)కాటారంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రైతు భరోసా విడుదల కార్యక్రమం ఏర్పాట్లపై శనివారం మంథని క్యాంప్ కార్యాలయంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతు భరోసా పథకం రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతీక అని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనమల రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు మంత్రివర్గ సహచరులు, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు.కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం సజావుగా జరిగేలా బాధ్యతలను విభజించి, ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని మంత్రి కోరారు.ఈ సమావేశంలో మంథని, రామగిరి, కమాన్పూర్, ముత్తారం. పాలకుర్తి మండలాల అధ్యక్షులు,గౌరవ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాసమ్మేళన యాగంలో పాల్గొన్న బాదం ప్రవీణ్ దంపతులు



ములుగు ఏప్రిల్ 18:విజన్ ఆంధ్ర ప్రతినిధి శనివారం జిల్లా కేంద్ర మంజునాథపురం రావణాసురవధ గ్రౌండ్‌లో ఆర్ఎస్ఎస్ నిర్వహించు విరాట్ హిందూ మహాసమ్మేళన యాగానికి ముఖ్యఅతిథిగా బాదం ప్రవీణ్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగా సమ్మేళన సభ నిర్వాహకులు గండ్రకోట కుమార్ మాట్లాడుతూ ఈ సమ్మేళనం విజయవంతం చేసినట్టు హిందూ బంధువులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల నిర్ణయమే మా నిర్ణయం

**అమీన్పూర్ ఎస్టిపిని తరలిస్తాం లేదా రద్దు..**

**అవసరమైతే ముఖ్యమంత్రితో సైతం చర్చిస్తాము**

**ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు పై ఎమ్మెల్యే జిఎంఆర్..**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి పరిధిలోని అమీన్పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నంబర్లో ఎస్ టి పి (న్యూ) ఏర్పాటు చేయనున్న స్థలంలో శనివారం ఆయా కాలనీల ప్రజలతో ఎమ్మెల్యే జిఎంఆర్ గారితో కలిసి అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి గారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ పరిధిలోని మురుగు నీటి జలాలను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తమకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని స్థానిక కాలనీల ప్రజల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తలెత్తుతున్న నేపథ్యంలో.. మెజార్టీ ప్రజలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల అభిప్రాయానికి అనుగుణంగా ఎస్టిపిని తరలించడం లేదా రద్దు చేసేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఎట్టిపరిస్థితుల్లోనూ అమీన్పూర్ లో ఎస్టీపీని ఏర్పాటు చేయడం జరగదని స్పష్టం చేశారు. అత్యంత అవసరమైతే ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసి నక్కవాగులోకి తరలించడంజరుగుతుందని తెలిపారు. పనులను వెంటనేనిలిపివేయాలనిసంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ నుఆదేశించారు. ప్లాంట్ ఏర్పాటుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, జలమండలి సిజిఎం పద్మజ,జిఎంసుబ్బారాయుడు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు

## ఉప్పల్ వెలుగు గుట్ట ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా గొరిగే పెద్ద మల్లేష్ కురుమ

## దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఘన ప్రమాణ స్వీకారం

**ఆలయ అభివృద్ధికి సమిష్టి కృషి చేయాలి**

**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమల్ల పరమేశ్వర్ రెడ్డి**

బోడుప్పల్,ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర) :ఉప్పల్ జోనల్ పరిధిలోని వెలుగు గుట్ట దేవస్థానంలో దేవదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం నూతన ట్రస్ట్ బోర్డ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమల్ల పరమేశ్వర్ రెడ్డి హాజరై ప్రముఖ సంఘ సేవకుడు,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, సంఘ ప్రతినిధులు, దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రజలందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం నూతన చైర్మన్ మాట్లాడుతూ రెండు శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం స్థానిక భక్తుల విశ్వాసానికి కేంద్రంగా నిలిచిందన్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన దిశగా నూతన కమిటీ కట్టుబడి పనిచేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్, కార్యనిర్వహణ అధికారి శ్రీకాంత్, ఫౌండర్ ట్రస్టీ,హైకోర్ట్ మాజీ పీపీ గొరిగే మల్లేష్ కురుమ,మాజీ చైర్మన్ జన్ని రఘు కురుమ,రేవు కృష్ణ



,సాగ రవి,ఉప్పల్ కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ,బట్కిరి ధన్ సాగర్,గొరిగే ఐలయ్య కురుమ,మోటే నర్సింహ్మా కురుమ ,రామంతపూర్ మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ శాగ శ్రీధర్ కురుమ ,కంది ఆదిరెడ్డి ,సుధాకర్ రెడ్డి ,శ్రవణ్ కుమార్ రెడ్డి,హాము నాయక్,బట్కిరి బీరప్ప కురుమ మహిళ అధ్యక్షురాలు బండారు మంజుల,బట్కిరి మంజుల,కేమిడి ఇందిరా,సెల్వాజి కర్రే శ్రీనివాస్ కురుమ ,సాగ పెంటయ్య కురుమ ,బండ లక్ష్మయ్య కురుమ, రావుల బీరప్ప కురుమ ,రావుల జంగయ్య కురుమ ,గొరిగే మహేష్ కురుమ,డాక్టర్ కంకల ఎలేందర్ కురుమ,గొరిగె నర్సింహ్మా కురుమ ,కౌశిక సత్యనారాయణ కురుమ,నర్రి మహేందర్,ఆలయ పూజారి కొండూరు రమేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.ఉప్పల్ వెలుగు గుట్ట ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా గొరిగే పెద్ద మల్లేష్ కురుమ,సభ్యులుగా తేజావత్ రాజు నాయక్,మారం దిలీప్ కుమార్, చెన్నారెడ్డి కృష్ణారెడ్డి ,రోడ్ల శ్రీకాంత్ రెడ్డి ,గుండు రాజు ,జ్యోతి నాయక్ ఎన్నికైన్నారు.

# మానవసేవయే మాధవసేవ

ఖమ్మం ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర ఖమ్మం రోటరీ క్లబ్ వారి ఆహ్వానం మేరకు నాగండ్ల దీపక్ చౌదరి అధ్యక్షులు డీ సీ సీ , ఖమ్మం కార్పొరేషన్ కృత్రిమ కాళ్ళు పంపిణీ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి గ పాల్గొని ప్రసంగించారు . వారు మాట్లాడుతూ మానవ సేవ ఏ మాధవ సేవ అని ఇటువంటి సేవ కార్యక్రమంలో పాల్గొనటం తన అదృష్టం అని చెప్పారు రోటరీ క్లబ్ వారు దాతల సహకారం తో ఇప్పటివరకు 4 కోట్ల రూపాయలు వెచ్చించి డయాగ్నొస్టిక్ సెంటర్ మరియు కృత్రిమ కాళ్ళు తయారు చేసే పరికరాలు పనిముట్లు తో సేవలు అందిస్తున్నారు అని తెలియపరిచారు రోటరీ వారు చేసే సేవలను కొనియాడుతూ ఏ కార్యక్రమం చేసినసహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని చెప్పారు . రోటరీ దొడ్డపనేని సాంబశివరావు మాట్లాడుతూ దీపక్ చౌదరి 45 డివిజన్ లో ప్రజా సమస్యల పట్ల అంకిత భావం తో పనిచేసేవారు అని రాబోయే రోజులలో రాజకీయాలలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి అని ఆశీర్వదించారు .తరువాత కోసూరి ప్రసాదు , ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలుపుతూ వారికి కృత్రిమ కాళ్ళు ఇవ్వటం తో వారి కాళ్ళ మీద వారు బ్రతుకుతూ సమాజంలో అందరికి ఆదర్శవంతం గ ఉన్నారు అని కొనియాడారు రోటరీ క్లబ్ బాద్యులు దొడ్డపనేని సాంబశివ రావు సెక్రటరీ , మల్లాది వాసుదేవ్ చైర్మన్ దాత పలివెల చిన్న రాజు గారి అల్లుడు మరియు అమ్మాయి తదితరులు పాల్గొన్నారు . కార్యక్రమానికి బాణాల నారాయణ , ముజీబ్ , ప్రధాన కార్యదర్శి , కార్యదర్శులు కోనేటి నారాయణ , దేవర వెంకన్న , మరియు పర్సా రంగా రావు , చకిలం జనార్దన్ రావు , గురజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## మే నెలలో తెలంగాణ అంతట జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి:ఏప్రిల్ 18తెలంగాణలో జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజక వర్గాల, జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎన్నికలకు రంగం సిద్ధమైంది, ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల ని రాష్ట్ర ఎన్నికల సంఘం శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది, దీంతో మరోసారి తెలం గాణలో ఎన్నికల నగరా మోగనుంది...గత డిసెంబర్ నెలలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు పూర్తి కాగా.. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నిక లు కూడా నిర్వహించారు. తాజాగా.. ప్రత్యేకాధికారు ల పాలనలో ఉన్న మండ ల, జిల్లా ప్రజాపరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించేందు కు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా తయారీకి శుక్రవారం సాయంత్రం కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. పరిస్థితులు అనుకూలిస్తే మే నెలలోనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. హైదరాబాద్,మేడ్చల్–మల్కాజిగిరి మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణపై దిశానిర్దేశం చేసింది.కేంద్ర ఎన్నికల సంఘం 2025 జూలై 10 నుండి 2026 ఫిబ్రవరి 5 వరకు సమీకరించిన ఓటర్ల జాబితా ఆధారంగా ఈ ప్రక్రియ కొనసాగనుంది.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



ఖమ్మం, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సు చేయబడిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మంక్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మిషాదీ ముబారక్ పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. నగర మేయర్ పునుకొల్లు నీరజ. 17, 30, 31, 32, 33, 34, 47 డివిజన్‌లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసాగా కళ్యాణలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు డోన్ వన్ సరస్వతి, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవి, దుద్దుకూరి వెంకటేశ్వరరావు,ఎంఆర్వో కార్యాలయ అధికారులు లావన్ కుమార్, జమాల్, హైమత్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# డిజిటల్ నుండి ఫిజికల్ గోల్డ్ కు పేటీఎం గోల్డ్ విస్తరణ

హైదరాబాద్, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) : భారతదేశ ప్రముఖ పేమెంట్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ పేటీఎం తమ పేటీఎం గోల్డ్ ద్వారా ఫిజికల్ గోల్డ్ డోర్‌స్టెప్ డెలివరీ సౌకర్యాన్ని దేశ వ్యాప్తంగా 12 వేల కంటే ఎక్కువ పిన్ కోడ్లకు విస్తరించినట్లు ప్రకటించింది. దీనివల్ల డిజిటల్ గోల్డ్ బ్యాలెన్స్‌ను 24 క్యారెట్ సర్టిఫైడ్ గోల్డ్ కాయిన్స్‌గా మార్చుకోవడం సులభతరం కానుందని ఆ సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విస్తరణ ద్వారా అక్షయ తృతీయ పండుగ సమయంలో డిజిటల్ గోల్డ్ కొనుగోలు, దానిని ఫిజికల్ గోల్డ్ కాయిన్స్‌గా ఇంటి వద్దకే డెలివరీ పొందడం మరింత సులభం కానుందని తెలిపారు.

# పథకం ఉంది ప్రయోజనం లేదు!

## మహిళలహక్కులుహరించిన ప్రతిపక్ష పార్టీలు



ఊట్కూర్, ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర) పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు కాకుండా ప్రతిపక్ష పార్టీలు వారి హక్కులను హరించాయని సామజిక కార్యకర్త హెచ్. నర్సింహా శనివారంఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 30 సంవత్సరాల నుండి మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయకుండా కోట్లాది మంది మహిళలకు ద్రోహం చేస్తున్నారని అన్నారు. డీలిమిటేషన్ సాకుతో మరొకసారి మహిళలకు అన్యాయం చేశారని తెలిపారు.లోకసభ సీట్లు జనాభా లెక్కల ప్రకారం కాకుండా ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచుతామని ప్రకటించిన కూడా ఈ బిల్లు అమలుకు మద్దతు ఇవ్వకపోవడం శోచనీయం అన్నారు. రాజకీయ పార్టీలు స్వార్థం వీడి నీతినిజాయితీ గా వ్యవహరించినప్పుడే ఇలాంటి బిల్లులు పార్లమెంటులో అమలావుతాయనితెలిపారు.

## పైప్ లీకేజీలు నీటి కొరత రామవరం లో భగీరథ బీభత్సం!

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 19(విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రతరమవుతోంది. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించాలనే మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం, ఈ ప్రాంతంలో మాత్రం ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పథకం ప్రారంభంలో ప్రజల్లో ఏర్పడిన ఆశలు క్రమంగా ఆవిరైపోతుండగా, ప్రస్తుత పరిస్థితి చూస్తే ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.రామవరం గ్రామం మరియు పరిసర ప్రాంతాల్లో ఎటు వెళ్లినా తవ్విన రహదారులు, పూడ్చని గుంతలు, పైప్‌లైన్ లీకేజీలు కనిపించడం సాధారణమైపోయింది. మిషన్ భగీరథ పనుల పేరుతో రోడ్లను తవ్వి, పనులు పూర్తిచేయకుండా వదిలేయడం వల్ల గ్రామంలోని రహదారులు ప్రమాదకరంగా మారాయి. వర్షాకాలంలో ఈ గుంతలు నీటితో నిండిపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు పెరిగాయి. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కిన్నెరసాని మరియు మిషన్ భగీరథ పైపులైన్లు తరచూ పగిలిపోవడం, లీకేజీలు ఏర్పడడం వల్ల తాగునీటి సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గతంలో ప్రతిరోజు లేదా క్రమంగా అందిన నీరు, ఇప్పుడు వారానికి ఒకసారి లేదా పది రోజులకోసారి మాత్రమే అందుతోంది. కొన్నిసార్లు ఆ నీరు కూడా తగిన ఒత్తిడి లేకుండా రావడంతో ప్రజలు నిల్వ చేసుకునే పరిస్థితి లేదు. ఫలితంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు తాగునీటి కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.పైప్‌లైన్



లీకేజీలు, మోటార్ లోపాలు తరచూ ఎదురవుతున్నప్పటికీ, వాటి మరమ్మతుల్లో అధికారులు చూపుతున్న నిర్లక్ష్యం ప్రజలను మరింత ఆగ్రహానికి గురిచేస్తోంది. చిన్న లీకేజీలను కూడా వెంటనే సరిచేయకుండా వదిలేయడం వల్ల అవి పెద్ద సమస్యలుగా మారి, మొత్తం సరఫరా వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. పైప్ పగిలిన ప్రాంతాల్లో నీరు వృథాగా పారిపోతుండగా, మరోవైపు ప్రజలు నీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.మరో ముఖ్యమైన సమస్య మోటార్ల నిర్వహణలో కనిపిస్తోంది. గతంలో ఒక మోటార్ పాడైతే వెంటనే ప్రత్యామ్నాయ మోటార్ ఏర్పాటు ఉండేది. ప్రస్తుతం అలాంటి ఏర్పాట్లు లేకపోవడంతో ఒకే మోటార్ పై ఆధారపడాల్సి వస్తోంది. అది పాడైతే మరమ్మత్తు అయ్యేదాకా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోతుంది. అంతేకాకుండా పాత మోటార్లనే ఉపయోగించడం, ప్రస్తుత ట్యాంక్ సామర్థ్యానికి తగిన మోటార్లు ఏర్పాటు చేయకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయి.నీటి సరఫరా లోపించిన సమయంలో ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాల్సిన బాధ్యత కూడా అధికారులు సక్రమంగా నిర్వర్తించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా ట్యాంకర్లు అందుబాటులో లేకపోవడం ప్రజలకు మరింత ఇబ్బందులను కలిగిస్తోంది. కొంతమంది ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోంది, దీని వల్ల అదనపు ఆర్థిక భారం పడుతోంది.ఇంకా కొన్ని ప్రాంతాల్లో మాత్రమే కనెక్షన్లు ఇచ్చి, మిగతా ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పూర్తి స్థాయిలో పథకం అమలు జరగకపోవడం వల్ల సమానంగా నీటి పంపిణీ జరగడం లేదు. దీనివల్ల గ్రామంలో అసమానతలు కూడా పెరుగుతున్నాయి.ఈ సమస్యలపై ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, సరైన స్పందన లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చింది. అధికారులు 'నిమ్మకు నీరెత్తినట్టు' వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ మరమ్మతులు, మోటార్ మార్పులు, రహదారి పునరుద్ధరణ వంటి పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.మొత్తం మీద, ప్రజల కోసం ప్రారంభించిన మిషన్ భగీరథ పథకం లక్ష్యాలను చేరుకోకపోతే, అది ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రామవరం ప్రాంతంలో తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు నిరంతర సరఫరా అందించడం ఇప్పుడు అత్యవసరంగా మారింది.

## లివర్ సమస్యలకు ఆల్కహాల్ ఒక్కటే కారణం కాదు

**– లివర్ డే సందర్భంగా మెడికవర్లో అవగాహన సదస్సు.**

కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) ఏప్రిల్ 18.లివర్ సమస్యలు కేవలం ఆల్కహాల్‌తోనే వస్తాయనే అపోహ ప్రజల్లో ఉందని.ఆల్కహాల్ ఒక్కటే కారణం కాదని.అనేక కారణాలతో లివర్ డ్యామేజ్ అవుతుందని మెడికవర్ వైద్యులు అన్నారు.వరల్డ్ లివర్ డేను పురస్కరించుకొని శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో వైద్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ... రెగ్యులర్‌గా ఆల్కహాల్ సేవించడం వల్ల స్లోగా లివర్ డ్యామేజ్ అయ్యే ప్రమాదం ఉందన్నారు.కల్తీ ఆహారం, కల్తీ నూనెల కారణంగా కూడా లివర్ డ్యామేజ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కోవిడ్ తర్వాత శరీరంలో ఏ చిన్న సమస్య వచ్చినా.చాలా మంది వెంటనే పారాసిటమాల్ మాత్రలను ఆశ్రయిస్తున్నారని.తాత్కాలిక ఉపశమనం ఇచ్చే ఈ మందులు,చాలా మందికి రోజువారీ అలవాటుగా మారిపోతున్నాయన్నారు.పారాసిటామల్ డోస్ ఎక్కువైనా లివర్‌పై ప్రభావం చూపుతుందన్నారు. అయితే, వైద్యుల పర్యవేక్షణ లేకుండా దీర్ఘకాలంగా ఏ మందులు వాడినా ఆరోగ్యానికి హానికరమేనని సూచించారు. నిరంతర అలసట, కండరాల క్రాంప్స్, తల తిరగడం, గుండె దడ, చేతులు లేదా కాళ్లలో మొద్దుబారటం, జుట్టు రాలడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.కడుపు ఆరోగ్యాన్ని కాపాడితే.లివర్ ఆరోగ్యాన్ని కూడా కాపాడినట్లే అన్నారు.కొన్ని క్యాన్సర్ల వల్ల కూడా లివర్ డ్యామేజి అయ్యే ప్రమాదం ఉందని,చెట్ల మందులు,పసర్లను నమ్మికొని




ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని పిలుపునిచ్చారు.వ్యాధిని ముందుగా గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒబెసిటీ కారణంగా ఫ్యాటిలివర్ సమస్యలు ఎక్కువగా పెరుగుతున్నాయని, ఫ్యాటి లివర్‌కు చికిత్స సాధ్యమేనని వెల్లడించారు. శరీరంలో అత్యంత కీలకమైన అవయవముగా లివర్ పనిచేస్తుందని.లివర్‌ను కాపాడుకుంటేనే ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చన్నారు.మెడికవర్ ఆసుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో ఆసుపత్రి మెడికల్ గ్యాస్ట్రో డాక్టర్ ప్రణీత్, సర్జికల్ గ్యాస్ట్రో డాక్టర్ దిలీప్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, అనెస్తీషియా డాక్టర్ వినయ్, క్రిటికల్ కేర్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం బాలల చదువు భవితి కి వెలుగు అని నినాదంతో ముందుకు పోదాం

### బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్ర బోస్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18నేడు సిద్దిపేట పట్టణంలో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్ర బోస్ నేత విలేకరులకు ప్రకటన విడుదల చేసిలిఆయన మాట్లాడుతూ విద్య నా హక్కు బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం అని నినాదంతో ముందుకు పోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులే నవనిర్మాణ వ్యక్తులుగా తయారు కావాలని ఆయన అన్నారు బాలలు పనులు చేయకండి పలక బలపం పట్టిందనితల్లిదండ్రులను వేడుతూ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారి విద్యార్థులను చేర్పించాలని ఆయన వేడుకున్నారు రాష్ట్ర ప్రభుత్వం బాల కార్మికవ్యవస్థరూపుమాపేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు బాలల హక్కులను కాల రాయవద్దని కోరారు బాలలకు స్వచ్ఛ గా ఉండే వాతావరణాన్ని కల్పించాలని ప్రతి చిన్నబ విషయంలో పిల్లలను మందలించవద్దని తల్లిదండ్రులను కోరారు బాలలు బడిలో ఉండాలని కానీ పనిలో ఉంటే నేరమన్నారు ఇటికబట్టిలు కారికానాల్లో హోటల్లో బాల కార్మికులచే పని చేయించుకుంటే కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా మనమంతా కృషి చేద్దాం అని ఆయన అన్నారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తల్లిదండ్రులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని పేర్కొన్నారు బాలల ప్రగతి కోసం పునాదులు వేద్దామని అన్నారు బాల కార్మిక చట్టాలు పకడిబందిగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు బాల కార్మిక లేని వ్యవస్థనునిర్మూలిద్దామని పేర్కొన్నారు పిల్లలు దేశ సంపదని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు వారు అన్నారు బాల కార్మికులు గుర్తించి బడిలో చేర్పిద్దాం విద్యాబుద్ధులు నేర్పిద్దాం ఆయన కోరారు దేశానికి స్వతంత్రం సిద్ధించి అప్పటికే 77 వసంతాలు పూర్తి చేసుకున్న ఇంకా బాల కార్మిక వ్యవస్థ ఉండడంచాలాబాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు బాలల హక్కులు ప్రపంచ దేశాల తీర్మానం 1989లో నవంబర్ 20వ తేదీన ఆమోదించిందని ఆయన పేర్కొన్నారు బాలల హక్కులకు కట్టుబడి వాటికి అత్యుత్తమైన ప్రాతిన్యము ఇస్తామని ప్రపంచ దేశాలు ప్రకట కూడా జారీ చేశారు మన దేశంలో కూడా బాలలకు తీర్మానాన్ని ఆమోదిస్తే 1992లో సంతకం చేసిందని నాటికి 192 దేశాలు బాలల హక్కులుతీర్మానంఅంగీకరించాయి అని ఆయన పేర్కొన్నారు పిల్లల హక్కుల్లో రకాలు మొత్తం 54 హక్కులను నాలుగు విధాలుగా వర్గీకరించారు అవి జీవించే హక్కు అభివృద్ధి చెంది హక్కు రక్షణ పొందే హక్కు భాగస్వామ్యపు హక్కు పిల్లల హక్కులు ఎవలు కాలు రాయవద్దని ఆయన పేర్కొన్నారు పిల్లల విద్యా హక్కునుసమగ్రగాపరిరక్షించుకోవడానికి ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 పకడ్బందీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఆయన కోరారు తెలంగాణ రాష్ట్రాన్ని బాల కార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అందుకు అవసరమున్న నిధులు బడ్జెట్లో కేటాయించాలని ఆయన కోరారు పని మానేసిన బడికి వస్తున్న బాలలందరికీ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని లేదా అందుబాటులో ఉన్న రెసిడెన్షియల్పాఠశాలలో వీరికి ప్రవేశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు విద్యార్థులు మంచి లక్ష్యాలు పెట్టుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారుసమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు విద్యార్థి దశ నుండి స్వయం శక్తితో అభివృద్ధికి నాంది పలకాలన్నారు విద్యార్థి దశలో సమయాన్ని వృధా చేయకుండా పుస్తక పఠనం పై దృష్టి పెట్టాలన్నారు విద్యార్థి దశలో లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని తల్లిదండ్రుల కలను నిజం చేసేందుకు విద్యార్థులుదోహదపడాలని పేర్కొన్నారు మా బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర కమిటీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల కోసం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాల్య వివాహ నిర్మూల కోసం మేము కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు ఉన్నతమైన ఆశయాల కోసం కృషిచేసే చిన్నారి విద్యార్థులకు బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ శుభాకాంక్షలు తెలిపారు

## "మనుషుల్ని కలిపి ఉంచేది కవిత్వమే

### –కవియాకూబ్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18మనుసుల్ని శుభ్రం చేసి,మనుషుల్ని కలిపిఉంచేది కవిత్వమేనని ప్రముఖకవి, హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు, కవిసంగమం, వ్యవస్థాపకులు కవియాకూబ్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లోజరిగిన, కొండి మల్లారెడ్డి కవిత్వసంపుటి, "చెట్టుకూలుతున్నచప్పుడు" పుస్తకావిష్కరణసభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.తెరవే జిల్లా అధ్యక్షులు మహమూద్ పాషా అధ్యక్షతనజరిగిన ఈసమావేశంలో ప్రముఖజర్నలిస్టులు కొమురవెల్లి అంజయ్య, ముత్యాల దినకర్, తెరవే ప్రతినిధులు,గఫూర్ శిక్షక్, ఉప్పలపద్మ, రాగిచెట్టుమహేష్, తౌడబోయినతిరుపతి,అతిథులుగాపాల్గొన్నారు.ఈసందర్భంగా కవియాకూబ్మాట్లాడుతూ కవిరాసిననాలుగ ంవాక్యాలైనఒక్కవ్యక్తి నికదిలించగలిగితే, కవిత్వప్రయోజనం, నెరవేరినట్టేననితద్వార సామాజికమార్పుకుదారులుపడతాయన్నారు. వర్తమానసమాజం లోమనుషులమధ్యసంబంధాలు కనుమరుగైనిలువునాకూలిపోతున్నాయని తమచుట్టుపక్కల ఏజరుగుతున్నా పట్టిచ్చుకునే స్థితిలోలేరని చివరకు తల్లిదండ్రులను వృద్ధాశ్రమలాలోకి పంపి చేతులుదులిపేసుకుని అమానవీయంగా వ్యవహరించడంకళ్ళముందేచూస్తున్నామని. ఇలాగేకొనసాగితే సమాజంలోపెను సంక్షోభం తలెత్తే అవకాశముందని కావున కవులు, రచయితలు, చెప్పాల్సిన విషయాన్ని చెప్పాల్సిచోట నిక్కచ్చిగాచెప్పాల్సిందేనని అన్నారు.కవిమౌనం అత్యంత ప్రమాదకరమని



మృగ్యమైపోతున్న మానవీయవిలువల్ని పెంపొందించడానికి వర్తమానసంక్షోభాలనుచక్కదిద్దడానికి కవులు నడుంకట్టాలనిపిలుపునిచ్చారు. మనుషుల్ని కలిపివుంచే కవిత్వమే పాఠకులను ఆలోచింపచేస్తుందని ఏకవిత్వపంక్తులైతేపాఠకుల్నిహత్తుకుంటాయో,ఆకవిత్వ మేనిలబడుతుందని, మల్లారెడ్డి కవిత్వంలో ఆలక్షణాలు,పుష్కలంగా ఉన్నాయని, మానవజీవితాలలోతుపాతులనుతడిమిచూడటంవల్లే, తనకలంలోంచి ఇంతపదునైనకవిత్వం వెలువడుతుందని తెలియజేశారు.ఈకార్యక్రమంలో పర్కపెల్లియాదగిరి, అశోకరాజు,మహేష్, బచ్చలినత్తయ్య, రాళ్ళబండిపద్మయ్య,స్రవంతిమహిపాల్,మహేందర్,ఉమాశంకర్ ,పిడిశెట్టిరాజు,ఎడ్లలక్ష్మి, బాలసరస్వతి, స్వాతి, లక్ష్మారెడ్డి, హన్మంతరెడ్డి, మధుసూదన్, శివుడు, ప్రవీణ్,బాలకిషన్,మహేష్‌స్వామి,సత్యనారాయణరెడ్డి, సాజిద్, రాజయ్య, జనార్ధన్రెడ్డి, సర్దార్ హుస్సేన్, గాలిరెడ్డి, అయిలయ్య,కన్నయ్య, మహేంద్రం,కవులు,రచయితలు,పాల్గొన్నారు.

## బోడుప్పల్ ప్రజలకు మహర్దశ.ప్రాంత అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

### మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

### ప్రమాదాలకు చెక్.. రోడ్డు కల్వర్ట్

### ప్రజలకు అందుబాటులోకి చిలుకానగర్ రోడ్డు కల్వర్ట్


బోడుప్పల్ ,ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర) : బోడుప్ప్ సర్కిల్ సాయి భవాని నగర్ ప్రాంతంలో నిర్మించిన కొత్త కల్వర్ట్‌ను శనివారం బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ , మాజీ కార్పోరేటర్లు బొమ్మక్ కళ్యాణ్ కుమార్,భూక్య సుమన్ నాయక్,గుర్రాల రమా వెంకటేష్ యాదవ్, నాయకులు తోటకూర శ్రీశైలం యాదవ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ గారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బోడుప్పల్ నుండి చిలుకానగర్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న పాత కల్వర్ట్ ఇరుకుగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో సమస్య అలాగే కొనసాగినా, స్థానికంగా పెరుగుతున్న సమస్యను గుర్తించిన మాజీ మేయర్ చొరవతో ఈ కల్వర్ట్ నిర్మాణం వేగంగా పూర్తై ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. కొత్త కల్వర్ట్ నిర్మాణంతో రాకపోకలు సులభమయ్యాయి, ప్రమాదాల



ప్రమాదం కూడా గణనీయంగా తగ్గింది.ఇప్పటికే ప్రధాన పనులు పూర్తవగా, మిగిలిన విద్యుత్ స్థంబాల ఏర్పాటు పనులు త్వరలోనే పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఆ పనులు పూర్తయిన వెంటనే రోడ్డు పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.పాలకవర్గం లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తానని, ప్రాంత అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటానని తోటకూర అజయ్ యాదవ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోషన్ పక్వాడ్ కార్యక్రమం పోషకాలు కలిగిన ఆహారం అందించాలి

మునుగోడు ఏప్రిల్ 18(విజన్ఆంధ్ర న్యూస్) మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో శనివారం రోజున పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోషకాలు కలిగిన ఆహారం తీసుకుంటూనే సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తారని చిన్నారులలో పోషకాహార లోపం రాకుండా జాగ్రత్త తీసుకోవాలనీ అన్నారు, తల్లుల చేత చిన్న పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వకూడదని ప్రతిజ్ఞ చేయించారు, ఆహార పదార్థాలను తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలను తినాలని సూచించారు. ఈ కార్యక్రమానికి, గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ వీ. నాగమణి, ఉపసర్పంచ్ మందుల అంజయ్య, గ్రామ పంచాయతీ సెక్రెటరీ.నా శ్రీనివాస్, ప్రాథమిక ఉప కేంద్ర వైద్య అధికారి అయేషా, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు, పోషణ విలువలతో కూడిన ఆహార పదార్థాలను తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే పదార్థాలను తినాలని జంక్ ఫుడ్స్ కు అలవాటు పడవద్దని ప్రోటీన్



విటమిన్స్ ఉండే ఆహారాన్ని తినాలని సూచించారు, గర్భిని స్త్రీలు పోషకాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా పుడతారని సూచించారు.ఈ కార్యక్రమంలో. సూపర్వైజర్ ఎం నాగమణి,అంగన్వాడి టీచర్లు బి అండాలు సిహెచ్ సుజాత కే యాదమ్మ, ఆశ వర్కర్లు సుజాత, రాణి, యాదమ్మ, తదితరులు, పాల్గొన్నారు.

## ఇంటాచ్ జాతీయ కార్యవర్గ సభ్యులుగా మణికొండ వేదకుమార్

హైదరాబాద్, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) : సాంస్కృతిక వారసత్వం, పరిరక్షణ, విద్యా రంగాల్లో విశేష సేవలందిస్తున్న దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్ మణికొండ వేదకుమార్ ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్(ఇంటాచ్) జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారని ట్రస్ట్ కార్యదర్శి కె.ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దక్షిణ భారతదేశం నుంచి జాతీయ కార్యవర్గానికి ఎంపికైన కొద్దిమందిలో ఆయన ఒకరని, ఇది దక్షిణ భారత ప్రాధాన్యాన్ని కూడా ప్రతిబింబిస్తోందని అన్నారు. ఇటీవల 2026–29 కాలానికి గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన ఆయనకు ఈ అదనపు బాధ్యతలు అప్పగించబడినట్లు సంస్థ వెల్లడించిందని చెప్పారు. ఢిల్లీలోని ఇంటాచ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ అశోక్ సింగ్ ఠాకూర్, సభ్య కార్యదర్శి రవీంద్ర సింగ్(రిటైర్డ్ ఐఏఎస్) సమక్షంలో ఈ విషయాన్ని ప్రకటించినట్లు తెలిపారు వేదకుమార్ మణికొండ నాయకత్వం, అనుభవం, వారసత్వ పరిరక్షణపై ఆయన అంకితభావానికి గుర్తింపుగానే ఈ అవకాశం లభించిందని తెలిపారు. ఈ ఎంపికతో ఇంటాచ్ కార్యక్రమాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు



# ఘనంగా జన్మదిన వేడుకలు

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి

మునుగోడు ఏప్రిల్ 18(విజన్ఆంధ్ర న్యూస్)మండల పరిధిలోని ఎల్లగలగూడెం చీకటి మామిడి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి జన్మదిన వేడుకలను హైదరాబాదులోని వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి శాలువా కప్పి శుభాకాంక్షలు



తెలిపారు,అనంతరం మాజీ మంత్రివర్యులు, కేటీఆర్ ని,హరీష్ రావుని, జగదీశ్వర్ రెడ్డిని, వారి నివాసాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో. పాల్వాయి వెంకట్ రెడ్డి, సర్పంచులు, పోలగోని సైదులు గౌడ్, గజ్జల బాలరాజ్, మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, మారగొని అంజయ్య గౌడ్, వార్డు మెంబర్లు సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## మోడర్న్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలి

### –జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర) మోడర్న్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలనీ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా పరిపాలన, ఆదిలాబాద్ కళా అకాడమీ సహకారంతో ఆధ్వర్యంలో స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో ఈ నెల 25న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువత భవిష్యత్తు ఉపాధి అవకాశాలను అర్థం చేసుకొని, ఆధునిక ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి సహాయపడుతుందని తెలిపారు. అదేవిధంగా కెరీర్ అవగాహన, నైపుణ్య మార్గదర్శనం, ఆత్మవిశ్వాస పెంపు, ఉద్యోగ సిద్ధత పై పట్టు సాధించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు, యువత, తప్పనిసరిగా హాజరవ్వాలని, హాజరయ్యే వారు తమతో నోట్బుక్, పెన్ తీసుకురావాలని సూచించారు. అర్హత కలిగిన విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ప్రకటనలో కలెక్టర్ కోరారు.

## తూముకుంట జిల్లా పరిషత్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్: సమస్యలను కలెక్టర్కు విన్నవించిన ప్రధానోపాధ్యాయులు,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర ప్రతినిధి):షామీర్పేట్ మండలంలోని తూముకుంట జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్కూల్లో ప్రైమరీ , హై స్కూల్ ఉన్నందున ప్రాధాన్యత క్రమంలో విద్యార్థులకు కనీస సదుపాయాలు అందించాలని అన్నారు. అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు కావాలని ప్రిన్సిపల్ అడగగా, కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రతిపాదనలు పంపాలని సూచించారు. తరగతి గదులను కంప్యూటర్ ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు. నీటి ఎద్దడి చాలా ఉందని మున్సిపల్ వాటర్ సరిపోవడం లేదని బోర్ వేయించాలని ప్రిన్సిపల్ కోరగా సంబంధిత అధికారులకు తెలియజేసి బోర్ వేయించాలని ఆదేశించారు. అత్యవసరమైన మరమ్మత్తులు ముందుగా చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయ్ కుమారి, షామీర్పేట్ తాహసిల్దార్ సుచరిత , స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ ధాన్యం కనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



కల్లూరు, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని లింగాల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రంను ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని రైతులు పండించిన ధాన్యమును కేంద్రాలలో అమ్ముకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు ధాన్యం ను అమ్ముకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేము కృష్ణ, ఉప సర్పంచ్ దేవరపల్లి వెంకటేశ్వరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, దేవరపల్లి నాగమణి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, మట్టూరి రామారావు, మద్దినేని గోపయ్య దేవరపల్లి శ్రీనివాసరావు, మద్దినేని శ్రీనివాసరావు, మట్టూరి వెంకటేశ్వరరావు, చావా మోహన్ రావు, మానుకొండ చంద్రం , దేవరపల్లి మంగపతి తక్కెళ్ళపాడు దుర్గాప్రసాద్, డిసిఎంఎస్ మేనేజర్ , ఏఈఓ పవన్, రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు భవిత కేంద్రము ద్వారా సౌకర్యాలు కల్పిస్తాం

### జిల్లా కలెక్టర్: హరిత



అసిఫాబాద్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 18.2026..ఇతర విద్యార్థులు లాగే దివ్యాంగ విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహించాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ గల భవిత కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.లలిత తో కలిసి దివ్యాంగ విద్యార్థులకు టీచింగ్, లర్నింగ్ మేటిరియల్ ను కలెక్టర్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ప్రభుత్వం తరపున పూర్తి స్థాయి సాకారాలు అందిస్తామని తెలిపారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని వారు కూడా ఇతర విద్యార్థుల లాగే చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు. ఇటి వల హైదరాబాద్ లోనిర్వహించిన ఆటల పోటిలలో జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభ కనబర్చారన్నారు. ఐ. ఈ. ఆర్. పి. లు దివ్యాంగ విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమములో ఆసిఫాబాద్ మండల విద్యా శాఖ అధికారి సుబాష్, విలీన విద్యా కోఅర్డినేటర్ శాంతికుమార్, ఐ ఈ ఆర్ పి లు, దివ్యాంగ విద్యార్థులు, తల్లి దండ్రులు, పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆత్మగౌరవానికి ద్రోహమా..?

### రెడ్డి దొరల ఇంట్లో కురుమ సంఘం సమావేశమా...?

### యాదాద్రి జిల్లా కురుమ సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు నారి మల్లేష్

### మాజీ ఎమ్మెల్యే ఇంట్లో సమావేశంపై కురుమ వర్గాల ఆగ్రహం

### కర్రె వెంకటయ్యపై విమర్శల వెల్లువ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో,ఏప్రిల్ 19(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : యాదగిరిగుట్టలో జరిగిన కురుమ సంఘం సమావేశం తీవ్ర వివాదానికి దారి తీసింది. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ముందుకు సాగాల్సిన సంఘం, రాజకీయ వేదికగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి నివాసంలో ఈ సమావేశం నిర్వహించడం పట్ల కురుమ సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు నారి మల్లేష్ తీవ్రస్థాయిలో స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వాభిమానానికి ప్రతీకగా నిలిచిన



దొడ్డి కొమరయ్య పేరును ప్రస్తావిస్తూ, అదే ఆత్మగౌరవాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టారని కర్రె వెంకటయ్య కురుమపై మండిపడ్డారు. సంఘం పేరుతో సమావేశం ఏర్పాటు చేసి, వ్యక్తిగత అజెండాలు నెరవేర్చడమే ప్రధానలక్ష్యంగా కనిపించిందనిపలువురు అభిప్రాయపడుతున్నారు.సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చకు ప్రాధాన్యం ఇవ్వకుండా, స్థానిక ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలకు మాత్రమే పరిమితమవడం పరిస్థితిని మరింత వివాదాస్పదంగా మార్చిందని . అభివృద్ధి అంశాలపై చర్చ జరగకపోవడం పట్ల కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయని .కురుమ సంఘం నాయకత్వం రాజకీయాలకు వేదికగా మారితే, భవిష్యత్తులో సంఘ ఐక్యతకు ముప్పు ఏర్పడుతుందని సామాజిక వర్గాలు హెచ్చరించారు. స్వాభిమానాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న నాయకులే అదే విలువలను దెబ్బతీస్తే, సంఘం నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళనలు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఏప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్


ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర) శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల నిర్వహణపై హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ..... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. వారం రోజులపాటు ప్రతిరోజు సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అదేవిధంగా అన్ని జిల్లాల్లో వ్యవసాయ శాఖ పరిధిలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీసీ అనంతరం జిల్లా అధికారులతో ఇంచార్జ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఏప్రిల్ 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను పక్కాగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజైన



ఏప్రిల్ 20వ తేదీన జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లు, విద్యాసంస్థల్లో శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. రెండో రోజు విద్యార్థులకు టాలెంట్ ఫెస్టివల్ పేరుతో క్విజ్, డిబేట్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మూడో రోజున అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థల్లో ఏమైనా మరమ్మతులు చేయాల్సి ఉంటే వాటిని పూర్తిచేయాలని ఆదేశించారు. నాలుగో రోజున విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి ప్రభుత్వం విద్యార్థుల కోసం అమలు చేస్తున్న సౌకర్యాలపై వివరించాలని తెలిపారు. తదుపరి రోజుల్లో విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, సమ్మర్ క్యాంప్స్, బడిబాట కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ఆర్ఎస్ చిత్రు (రెవెన్యూ)జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేయాలి

నిజామాబాద్ ఏప్రిల్ 18 :(విజన్ ఆంధ్ర )ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించే సంక్షేమ వారోత్సవాలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్ లు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే సంక్షేమ వారోత్సవాలపై శనివారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. వారం రోజుల పాటు నిర్వహించే ఆయా కార్యక్రమాలను నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. వసతి గృహాల విద్యార్థులకు క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, తదితర పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయాలన్నారు. ఆయా వసతి గృహాల్లో చిన్న చిన్న మరమ్మతులు అవసరం ఉంటే అలాంటి పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపాలన్నారు. యువతకు ఉపాధి అవకాశాలపై, నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కలిగించడమే కాక వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. వీసీ అనంతరం అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్ లు అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ శాఖల



అధికారులు, ప్రాంతీయ సమన్వయకర్తలు, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు వారోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. ఆయా వసతి గృహాల్లో ఉండే సమస్యలపై ఫోటోలు తీసి, పరిష్కరించాక కూడా ఫోటోలు తీసుకొని బిఫోర్, ఆఫ్టర్ ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల బ్యానర్లను తప్పకుండా ప్రదర్శిస్తూ షెడ్యూల్ ప్రకారం ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. పేరెంట్స్ మీటింగ్ ల సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, సీపీఓ రతన్, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు కృష్ణవేణి, నర్సయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరస్వామి, హౌసింగ్ అధికారి నివర్తి తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాల సందర్శించిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహవిద్యతోనే మార్పు

### పాలిటెక్నిక్ కళాశాల కు నిధులు ఇప్పటివరకు 2 కోట్ల 35 లక్షల 75 వేల రూపాయలు సీఎస్ఆర్ నిధులను మంజూరు.

చౌటకూర్ ఏప్రిల్ 18( విజన్ ఆంధ్ర) :- మండల కేంద్రంలోని న్యూఓగ్వన్నాపూర్ లో గల పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి న మంత్రి దామోదర్ రాజానర్సింహా పర్యటన లో బాగంగా జోగిపేట పాలిటెక్నిక్ కళాశాలలో న్యూలాండ్ ఫౌండేషన్ సీఎస్ఆర్ రూ.43 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మెకానికల్ వర్క్షాప్ షెడ్ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. పాలిటెక్నిక్ కాలేజీలో డి ఎం ఎఫ్.టి 6లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన హై మాక్స్ లైట్స్ 4 స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు. అనంతరం, 26 లక్షల రూపాయలతో తోషిబా కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జోగిపేట పాలిటెక్నిక్ కాలేజీ కి ఇప్పటివరకు 2 కోట్ల 35 లక్షల 75 వేల రూపాయల సీఎస్ఆర్ నిధులను వెచ్చించి పలు అభివృద్ధి పనులను చేపట్టమని తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య , వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్




అభివృద్ధిపై కాలేజీ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొన్నారు. పాలిటెక్నిక్ కాలేజీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలో గర్ల్స్ హాస్టల్ నిర్మాణానికి, ఇతర విభాగాల వర్క్ షెడ్ ల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ పాండు, సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యూ ల్యాండ్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ డివి రెడ్డి ప్రజా ప్రతినిధులు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్కు కనువిప్పు కలగాలి

### ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నేతలందరితో కలిసి చలో కాళేశ్వరం – దేఖో మేడిగడ్డ పిలుపులో భాగంగా శనివారం రోజున కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించడం జరిగింది.

భూపాలపల్లి జిల్లా (కాలేశ్వరం) 18 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ధ్యానం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు కేసీఆర్ కల్పతరు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం జరిగిందికేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతాంగం ఆనందంగా, సంతోషంగా జీవించిందిరెండున్నరేళ్ల క్రితం మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ ని బద్నాం చేసే కుట్ర చేసింది రెండున్నరేళ్లుగా మేడిగడ్డ పిల్లర్లను రిపేర్ చేసే ప్రయత్నం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం లేదుకాళేశ్వరం కూలిందని, కొట్టుకుపోయిందని దుష్ప్రచారాలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డి కి కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాముఖ్యతను, కూలిపోలేదని చూపేందుకు ఈ రోజు బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం మేడిగడ్డను సందర్శించడం జరిగింది.ఇప్పటికైనా కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి, దెబ్బతిన్న మూడు పిల్లర్లను రిపేర్ చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆరూరి రమేష్, ఎర్రబెల్లి దయాకర్ రావు, గండ్ర జ్యోతి, బానోత్ శంకర్ నాయక్, మాలోత్ కవిత, పుట్ట మధు, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య, వాసుదేవ రెడ్డి, గొర్రె సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్



భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం 19 ఏప్రిల్ (విజన్ ఆంధ్ర)జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను పరిశీలించిన తగు సూచనలు సలహాలు ఇచిన కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ ఈ సందర్భంగా సభా స్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు మరియు సభా వేదికను వారు సమగ్రంగా తనిఖీ చేశారు.సభ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న బారికేడ్లు, స్టేజ్ స్థితిగతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పార్కింగ్ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, అవసరమైతే అదనపు స్థలాన్ని చదును చేసి వాహనాల నిలుపుదల సౌకర్యాన్ని విస్తరించాలని సూచించారు.హెలిప్యాడ్ను పరిశీలించిన సందర్భంగా, దుమ్ము ఎగరకుండా నీరు చల్లడంతో పాటు స్థలాన్ని సమంగా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్ & బి ఈ.ఈ రమేష్, డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ చేతుల మీదుగా అందజేత





కల్లూరు, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) :కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పుల్లయ్య బంజర గ్రామమునకు చెందిన బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రిలీఫ్ చెక్ను కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అందజేశారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం ఎమ్మెల్యే సూచనల మేరకు నిర్వహించబడింది. ఈ సందర్భంగా పోకల కోటేశ్వరరావుకు వైస్ చైర్మన్, కౌన్సిలర్ల సమక్షంలో చెక్ను అందజేశారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన పోలోజు హరికృష్ణకు కూడా సీఎం రిలీఫ్ చెక్ను చైర్మన్ మోహన్ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అన్నారు. వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేస్తుందని గుర్తు చేశారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల నమ్మకాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, నాయకులు క్రిష్ణం శెట్టి కొండలు, శీలం కృష్ణారెడ్డి, యాసా శ్రీకాంత్, భూక్యా శివ నాయక్, జిల్లెల్ల భాస్కర్ రెడ్డి, లాల్ సింగ్, యువ నాయకులు రవికుమార్, పసుపులేటి శ్రీను,ఖంభంపాటి పుల్లచారి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్: హరిత



అసిఫాబాద్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 18 .2026జిల్లాలో ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారశీ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాటశాల, కళాశాలలో ఆసిఫాబాద్ మండలంకు చెందిన ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమానికి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవరేడ్డితో కలిసి కలెక్టర్ హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనాభ గణన –2027 లో భాగంగా మెదటి విడత ఇళ్ళ గణన కార్యక్రమము వచ్చే నెల 11 నుండి జిల్లాలో ప్రారంభమవుతుందని ఎన్యుమరేటర్లు,సూపర్ వైజర్లు ఇళ్ళ గణన కార్యక్రమాన్ని పకడ్బందిగా చేపట్టాలని అన్నారు. ఇళ్ళ గణన సమయంలో ఇంటి యజమానికి 32 ప్రశ్నలకు సమాధానాలు తీసుకోవలసి ఉంటుందని పూర్తిగా డిజిటల్ పద్దతిలో ఇళ్ళ గణన ఉంటుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ళ గణన కార్యక్రమము చేపట్టాలన్నారు. శిక్షకులు చెప్పే ప్రతి అంశమును శ్రద్దగా విని నోట్ చేసుకోవాలన్నారు. ఏదైనా అంశము అర్థం కాకపోతే శిక్షకులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇళ్ళ గణన కొరకు 994 మంది ఎన్యుమరేటర్లు 174 మంది సూపర్ వైజర్లు, విధులు నిర్వహిస్తున్నారని విరే కాకుండా చార్జ్ అధికారులు, అడిషనల్ చార్జ్ అధికారులు, కంప్యుటర్ ఆపరేటర్లు, విధులు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలో 1689 హౌస్ లిస్టింగ్ బ్లాక్ గా గుర్తించడం జరిగిందన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇళ్ళ గణన ప్రక్రియను చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమములో తహసిల్దార్ రియాజ్ అలీ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుంది



సూర్యాపేట ఏప్రిల్ 18:(విజన్ ఆంధ్ర)ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై ఆత్మకూర్ ఎస్ మండలం పీపా నాయక్ తండ సర్పంచ్ గూగులోత్ లింగా నాయక్ పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో పీపా నాయక్ తండ సర్పంచ్, వార్డు సభ్యులు గుగులోతు నజీర్, గుగులోతు రమేష్, రమావత్ సరిత, బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ పథకాలు గ్రామస్థులను ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. గ్రామాభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, పాలగాని కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్,ఆత్మకూరు ఎస్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల గోపాల్ రెడ్డి, దొంతిరెడ్డి సైదిరెడ్డి , సంద జానయ్య, కోలు లింగా రెడ్డి, దండ అరవింద్, మర్ల కరుణాకర్ రెడ్డి, పాలారపు వెంకన్న, హరి నాయక్, కుషనపల్లి జానయ్య, లునావత్ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న మక్తల్ మున్సిపల్ ఉప ఎన్నిక 89 శాతం పోలింగ్ నమోదు

మక్తల్ , ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర)నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ఉప ఎన్నిక ప్రశాంతంగా కొనసాగుతోంది రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరగక మక్తల్ మున్సిపాలిటీలో 16 వార్డులకు గాను 15 వార్డులో ఎన్నికల పూర్తికాగా 6వ వార్డు బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన ఎరుకలి మహాదేవప్ప పోలింగ్ కు ఒకరోజు ముందు ఆత్మహత్య చేసుకోవడంతో ఎన్నిక వాయిదా పడింది. దీంతో ఎన్నికల సంఘం ఇవాళ పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాటు చేసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలీస్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఓటర్లు స్వచ్ఛందంగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు .ఈ ఉప ఎన్నికల్లో మృతి చెందిన బిజెపి అభ్యర్థి ఎరుకలి మహాదేవప్ప సతీమణి సత్యమ్మ బిజెపి అభ్యర్థిగా బరిలో ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎరుకలు మారెప్ప పోటీలో ఉన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా ముగులప్ప పోటీలో ఉన్నారు.మొత్తం 1453 మంది ఓటర్లకు గాను సాయంత్రం ఐదు గంటల వరకు 1294 మంది ఓటు వేయడంతో 89 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

# హరిత కాకతీయ హోటల్ లో ఘనంగా "గ్రాడ్యుయేషన్ డే"

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)ఓరుగల్లు యువత, మహిళలకు నైపుణ్యాలను పెంపొందించి, తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేయాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ 100 ఫీట్ రోడ్, జవహర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన "శిఖర స్కిల్ సెంటర్" లో టైలరింగ్, బ్యూటీషన్, మగ్గం విభాగాల్లో శిక్షణ పొందిన 260 మంది శిక్షార్థులకు ఈ రోజు సర్టిఫికెట్ లు ప్రధానం చేయడం కోసం హన్మకొండ హరిత హోటల్ లో "గ్రాడ్యుయేషన్ డే" ఘనంగా నిర్వహించి సర్టిఫికెట్ల ప్రదానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కె. ప్రతాప్ రెడ్డి, నీలిమ హాస్పిటల్ చైర్మన్ పల్లా నీలిమ, ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ రాకేష్ రెడ్డి, వరల్డ్ సైకిల్ ట్రావెలర్ రంజిత్ లు హాజరయ్యారు. కె. ప్రతాప్ రెడ్డి వైస్ ఛాన్సలర్, కాకతీయ విశ్వవిద్యాలయంమాట్లాడుతూ. డిగ్రీలు, పీజీలు, పీహెచ్ డీ ల కంటే ఈ రోజుల్లో ఏదైనా ఒక నైపుణ్యం ఉండటం అత్యంత ముఖ్యం. సమాజంలో కంప్యూటర్ ఇంజనీర్లు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు దొరుకుతున్నారు. కానీ, నైపుణ్యం గల వృత్తి పని వాళ్లు అంటే మెకానిక్ లు, ప్లంబర్, ఆర్కిటెక్ట్, ఎలెక్ట్రిషన్ లు లభించడం చాలా సమస్యగా మారింది. ఆనంద్ మహీంద్రా వంటి వాళ్ళు తమ కంపెనీలో నైపుణ్యం గల మెకానిక్ దొరికితే బాగుండు అని వెతుకుతున్నారంటే సమాజంలో నైపుణ్యత, నాణ్యత కొరత ఎంత ఉందో తెలుసుకోవచ్చు. అందుకే, విద్యనభ్యసిస్తూనే ఏదైనా ఒక వృత్తి పనిలో నైపుణ్యం సాధిస్తే తమ కాళ్ళమీద తాము నిలబడితే తర్వాత ఏం చెయ్యాలనే ప్రశ్న ఉత్పన్నం కాకుండా ఉంటుందివరంగల్ లాంటి మహా నగరంలో చుట్టుపక్కల యువతను, మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దడానికి, తమ కాళ్ళమీద తాము నిలబడేలా చేయడానికి కృషి చేస్తున్న ఇండస్ ఫౌండేషన్ వారిని ఏనుగుల రాకేష్ రెడ్డి నీ ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. యువ నాయకుడు, సమాజం పట్ల సంపూర్ణమైన అవగాహన ఉన్న ఉన్నత విద్యావంతుడు కాబట్టి ఏనుగుల రాకేష్ రెడ్డి




ఇలాంటి పనులు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు. ఏనుగుల రాకేష్ రెడ్డి చైర్మన్, ఇండస్ ఫౌండేషన్ మాట్లాడుతూ...ఒక ఇంట్లో ఒక మహిళ సాధికారత సాధిస్తే మొత్తం ఆ కుటుంబమే వృద్ధిలోకి వస్తుంది. అలా ప్రతీ ఇంట్లో స్త్రీ తన కాళ్ళమీద తాను నిలబడితే మొత్తం సమాజమే వికసిస్తుంది. ప్రజా జీవితంలో ప్రజల మధ్యకెళ్లినప్పుడు మా అబ్బాయికి/ అమ్మాయికి ఉద్యోగం ఇప్పించండి తరుచు అడుగుతుంటారు. వరంగల్ నగరంలో వివిధ కాలనీల్లో ఉన్న మహిళలు తమ ఉపాధి కావాలని అనేకమార్లు అభ్యర్థించడం జరిగింది. మెగా జాబ్ మేళాలకు నిర్వహించినప్పటికీ, అందరికి ఉద్యోగాలు ఇప్పించడం సాధ్యం కాదు. కాబట్టి, వాళ్ళలోపల నైపుణ్యాన్ని పెంచడం కోసం శిఖర స్కిల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. తొలి విడతగా టైలరింగ్, బ్యూటీషన్, మగ్గం మూడింటిలో శిక్షణ ప్రారంభించగా ఓరుగల్లు నలుమూలల నుండి విచ్చేసి అద్భుతంగా దీన్ని సద్వినియోగం చేసుకున్నారు. డిగ్రీలు, పీజీలు చేసినా ఏం చేయాలో తెలియని ఈ రోజుల్లో శిఖర ద్వారా శిక్షణ రక్షణ పొందటం తో పాటు ఉపాధి అవకాశాలు కూడా పొందటం సంతోషంగా ఉంది. కాబట్టి, ఉచితంగా శిక్షణ ఇస్తున్న మా ఈ శిఖర స్కిల్ సెంటర్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పల్ల నీలిమ చైర్మన్, నీలిమా హాస్పిటల్స్ మాట్లాడుతూ...మహిళలను అన్ని రంగాల్లో రాణిస్తున్న వేల వంటింటికే పరిమితం కాకుండా కుటుంబాన్ని పోషించేలా రాణించాలని శిఖర స్కిల్ సెంటర్ వారు ఏనుగుల రాకేష్ రెడ్డి చేస్తున్న ప్రయత్నం అద్వితీయం. మహిళలు అనుకుంటే సాధించనిదంటూ ఏమీ ఉండదు. కాబట్టి, వాళ్లలో ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీసే ఇలాంటి వేడుకలకు రావడం సంతోషంగా ఉంది. శిఖర స్కిల్ సెంటర్ లో శిక్షణ పొందిన ప్రతీ ఒక్కరికి, వారి మొత్తం కుటుంబానికి మా నీలిమా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఉచిత వైద్యం అందిస్తాను. ఇది మీకు ఎదగాలని ఉన్న తపనను చూసి నా తరుపున ఇస్తున్న ఒక చిరు కానుక. ఓరుగల్లు మహిళలను రాణి రుద్రమ స్వరూపాలుగా తీర్చి దిద్దుతున్న శిఖర స్కిల్ సెంటర్ వారికి ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రత్యేక అభినందనలు. రంజిత్ ఆన్ వీల్స్ వరల్డ్ సైకిల్ ట్రావెలర్కాకతీయ పురస్కార్ అవార్డు గ్రహీతమాట్లాడుతూ...కరోనా తర్వాత 4 ఏళ్లలో 20 దేశాలు సైకిల్ మీద తిరిగిన నాకు సమాజం పట్ల కొంత అవగాహన ఉంది. ఇంతమంది మహిళలు వివిధ రంగాల్లో నైపుణ్యం సాధించి ఇలా ఒక చోట గ్రాడ్యుయేషన్ డే చేసుకోవడం నిజంగా చూడటానికి అద్భుతంగా ఉంది. బలమైన సంకల్పం, ఆత్మ విశ్వాసం, నిర్దిష్టమైన లక్ష్యం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని నేను ప్రపంచ సైకిల్ ప్రయాణం మొదలు పెట్టిన కొన్ని రోజులకే బోధ పడింది. ఏదైనా సాధించాలన్నప్పుడు ఆత్మ విశ్వాసం తో అడుగు ముందుకు వేయాలని, మహిళలను సమాజంలో ప్రస్తుతం అనేక రకాలుగా వివక్ష ఎదుర్కొంటున్న ఈ తరుణంలో ఇలాంటి గొప్ప కార్యక్రమానికి శ్రీ కారం చుట్టడం నిజంగా గర్వకారణం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో శిఖర స్కిల్ సెంటర్ కోఆర్డినేట్ గువ్వ రాజేష్, కో కోఆర్డినేటర్ కార్తీక్ రెడ్డి, ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి ఏషబోయిన పురుషోత్తం, కార్పొరేటర్ రవి నాయక్, సర్పంచ్ లు కృష్ణ మూర్తి, గడ్డం రఘు వంశీ, భూపతి, కాకతీయ యూనివర్సిటీ దీ:హం విద్యార్థి నాయకులు జెట్టి రాజేందర్, కనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# జూన్ రెండులోపు51 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి ఇవ్వాలి

### ఉద్యమం కార్యరూపం దాల్చకముందే సమస్యలు పరిష్కరించాలి

### పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పుల్గం దామోదర్ రెడ్డి

నారాయణపేటరూరల్, ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర) ప్రభుత్వం జూన్ రెండు లోపు 51 శాతంఫిట్మెంట్ తో పిఆర్సి ఇవ్వాలని రాష్ట్ర పిఆర్టియు అధ్యక్షులు పుల్గం దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఉద్యోగుల ఉద్యమం కార్యరూపం దాల్చకముందే సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శనివారం నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పి అర్ టి యు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పుల్గం దామోదర్ రెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి హాజరై వారి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ పిఆర్సి నీ ప్రకటించడంలో 30 నెలలుగా కాలయాపన చేయడం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారిందని ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పైన తమకు నమ్మకం ఉందని కావున జూన్ రెండులోగా 51 శాతం ఫిట్మెంట్ తోన పి ఆర్ సి ప్రకటించాలని పెండింగ్ బిల్లులను ఒకే దఫాలో చెల్లించాలని మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్రితం నెలలో క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయం మేరకు మే ఒకటి లోగా అన్ని హాస్పిటల్ లో నగదురైత హెల్త్ కార్డులు అమలయేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసము ఉద్యమము తీవ్ర రూపము దాల్చకముందే ప్రభుత్వము పరిష్కరించాలని అన్నారు. ప్రస్తుతము ఉపాధ్యాయులుగా కొనసాగుతూ టెట్ ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రత్యేకంగా టెట్ నిర్వాహణ కోసమో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఉ



పాధ్యాయులకు భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని దీని కోసం యావత్ ఉపాధ్యాయ లోకం చక్కగా పనిచేస్తుందని అన్నారు. పి ఆర్ టియు సంఘం కార్యకర్తల అభీష్టము మేరకు పనిచేస్తుందని అందుకే ఎన్ని కార్యక్రమాలు ఉన్నా క్రమశిక్షణ గల కార్యకర్త ఆంజనేయ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి రావడం జరిగిందని అన్నారు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు పేరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయ రెడ్డి, పి అర్ టి యు సంఘానికి మంచి కార్యకర్త అని వారి సేవలను కొనియాడారు. అనంతరం గుండు మాల్ జడ్పీహెచ్ఎస్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు అంబి భాయ్ అనారోగ్యంతో మృతి చెందడంతో బీమా డబ్బులు లక్ష రూపాయల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి,మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, కొత్తపల్లి మండల విద్యాధికారి ఆర్ అంజనేయులు, దామరగిద్ద మండల విద్యాధికారి కృష్ణారెడ్డి, గుండుమల మండల విద్యాధికారి శేఖర్ రెడ్డి, కొత్తపల్లి, మద్దూర్, గుండుమల్, కోస్గి, దామరగిద్ద మండల బాధ్యులు శ్రీనివాస్ గౌడ్,భీమేష్, ప్రకాష్ గౌడ్, అనంతయ్య భాస్కర్, సూర్యప్రకాష్, శ్రీకాంత్, సత్యనారాయణ రెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే శ్రీనివాస్, జిహెచ్ఎంలు సత్యనారాయణ, నీలిమ,పెద్ద మొత్తంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..



సూర్యాపేట ఏప్రిల్ 18:(విజన్ ఆంధ్ర)తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శనివారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతనకల్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. సాదా బైనమా దస్తావేజులు క్రమబద్ధీకరణ ఫైల్స్ అన్నింటిని పారదర్శకంగా పూర్తి చేయుటకు ప్రతి లబ్ధిదారుని ఫైలు సమగ్రంగా విచారణ చేసి భూభారతి చట్టం 2025 మరియు తదుపరి వచ్చిన జీవోల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సర్వే మరియు సరిహద్దుల చట్టం, 1923 ప్రకారం రీ సర్వే మండలంలోని తొమ్మిది గ్రామాలలో నిర్వహిస్తున్నందున సీలింగ్ భూమిలో దీర్ఘకాలంగా అనుభవదారుగా ఉండి కొనుగోలు చేసిన రైతులందరికీ పట్టాలు మంజూరీ చేయుటకు ప్రభుత్వ ఆదేశముల ప్రకారం వెంటనే రీ సర్వే ప్రక్రియ పూర్తి చేయవలెనని కలెక్టర్ అన్నారు. శ్రీరామ ఎల్లమ్మ, భర్త నరసయ్య ఎర్ర పహాడ్ గ్రామ వాసి 2009 లో సర్వే నెంబరు 92 లో ఎకరం భూమిని కొనుగోలు చేసి సాదా బైనమా దస్తావేజు క్రమబద్ధీకరణ కొరకు 2020 లో దరఖాస్తు చేసుకున్నారు. క్రమబద్ధీకరణ ఫైలు పెండింగ్ లో ఉన్నందువలన తహసిల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ని కలవగా వెంటనే ఆమె ఫైలు ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేయుటకు సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్‌పాకిస్తాన్ విభజనతో పోల్చిన బిజెపి ఎం.పి. తేజస్వి సూర్య వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను

### గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కొత్త మహిళా నాయకత్వాన్ని తీసుకురావాలి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర)హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథిగా హాజరైనారు. అతిథులుగా ఎం.ఎల్.సి. బస్వరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, కూడా చైర్మన్ & హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాం రెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, పిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సి రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి లు హాజరైనారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హన్మకొండ, వరంగల్, భూపాలపల్లి, మహబూబబాబాద్, జనగాం మరియు ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులతో మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశంలో ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్ ' పాకిస్తాన్ విభజనతో పోల్చిన బిజెపి ఎం.పి. తేజస్వి సూర్య వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. తెలంగాణ గురించి నీకు ఓనమాలు కూడా తెలువదు, అలాంటి నువ్వు తెలంగాణ గురించి మాట్లాడుతున్నావా? తేజస్వి సూర్య నువ్వు ఇంకా అప్పుడు పుట్టనే లేదు. ఇది ఆరు దశాబ్దాల పోరాటం, అనేక తరాల ఆశలు, వేలాది మంది యువత త్యాగాలతో సాధించిన తెలంగాణ. 1969 నుంచి ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం ప్రతి దశలో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు రోడ్లపైకి వచ్చి తమ హక్కుల కోసం పోరాడారు. ఎన్నో కుటుంబాలు తమ పిల్లలను కోల్పోయాయి. ఎంతో మంది తల్లులు కన్నీరు పెట్టుకున్నారు. ఆ త్యాగాలన్నింటి ఫలితంగా



2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అలాంటి చారిత్రక ఉద్యమాన్ని భారత్ పాకిస్తాన్ దేశ విభజనతో పోల్చడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించడం మాత్రమే కాదు, పార్లమెంట్ వంటి గౌరవప్రద వేదికను కూడా అవమానించడం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీ పార్టీకి చెందిన సుష్మా స్వరాజ్ గారు సైతం పార్లమెంట్లో తెలంగాణ బిల్లుకు మద్దతు పలికారు. అలాంటి నాయకురాలిని కూడా తప్పు పడతారా? ఇదే బీజేపీ యొక్క ద్వంద్వ వైఖరా ? ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసిన కూడా, తెలంగాణ రాష్ట్ర ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను శ్రీమతి సోనియా గాంధి గారు నెరవేర్చారు. ఇది కాంగ్రెస్ పార్టీ తీసుకున్న చారిత్రక నిర్ణయం. ఈ వ్యాఖ్యలు పూర్తిగా అనుచితం, అవగాహనలేని, బాధ్యతారాహిత్యపు వ్యాఖ్యలు. కావున తేజస్వి సూర్య గారు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. మన మహిళా కాంగ్రెస్ బలపడాలంటే, ఒక్కొక్కరు విడిగా పని చేస్తే సరిపోదుడ అందరం కలిసికట్టుగా పనిచేయాలి. జిల్లా స్థాయిలో ఉన్న ప్రతి మహిళా నాయకురాలు ఒక టీమ్‌గా పని చేయాలి. వ్యక్తిగతంగా కాదు, సంఘటితంగా ముందుకు వెళ్లాలి. డీసీసీ అధ్యక్షులను, ఎమ్మెల్యేలను మహిళా కాంగ్రెస్ కార్యక్రమాలకు తప్పనిసరిగా ఆహ్వానించాలి. అలాగే మహిళా కాంగ్రెస్ నాయకులు కూడా వారికి సహకరించాలి. ఇద్దరం కలిసి పని చేస్తేనే పార్టీ బలపడుతుంది. మహిళా కాంగ్రెస్‌లో ఉన్నవారే కాకుండా, సమాజంలో ఉన్న ప్రతి మహిళను మనతో కలుపుకోవాలి. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కొత్త మహిళా నాయకత్వాన్ని తీసుకురావడం మన బాధ్యత. అందుకు మీ అందరి సహకారం చాలా అవసరం. ఇది కేవలం పార్టీ కార్యక్రమం కాదుడమహిళల శక్తిని పెంచే ఉద్యమం. మనం కలిసికట్టుగా పనిచేస్తే మహిళా కాంగ్రెస్ ను మరింత బలమైన శక్తిగా మార్చగలం. ఎం.ఎల్.సి. బసవరాజు సారయ్య మాట్లాడుతూ..కష్టపడే వారికి కాంగ్రెస్ పార్టీ గురింటింపు ఇస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఒక సెక్యులర్ పార్టీ, కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి పదవులు వాటంత అవే వస్తాయి. కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లును గతంలోనే రాజ్యసభలో ఆమోదించడం జరిగింది. కాని కావాలనే మోడీ బిల్లును లేట్ చేసారు. శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లా నుండి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ నియామకం అయినందుకు చాల సంతోషమని, కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒకరికి మాట్లాడే స్వేచ్ఛ ఉంది కాని వేరే పార్టీలో ఆ స్వేచ్ఛ లేదు. గత ప్రభుత్వంలో మహిళలకు ఏవిధంగా చూసారో ఇప్పటి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు ఎలాంటి గౌరవం ఉందొ మీకు తెలుసు అని అన్నారు. శాన సభ్యులు కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటి పతకాలను మహిళల పేరుతోనే ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకి తీసుకెళ్ళాలి. ఇది కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది. ఆసరా ఫించన్లు, మహిళలకు నెలకు రూ.2500/- పథకం కూడా అతి త్వరాలోనే ప్రారంభిస్తారని అన్నారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు & కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ ప్రతి మీటింగ్ లో మహిళలను భాగ స్వాములను చేయాలి. మహిళలకు ౩౩ శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా మహిళలకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. వరంగల్ మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ పార్టీని ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోవాలి. మరియు మహిళలు పరత్యి పట్టుగొమ్మలుగా ఉండాలని అన్నారు.

## మహిళా బిల్లును వ్యతిరేకించడం సిగ్గుచేటు

### చట్ట సభలలో మహిళల ప్రాధాన్యత పెంచడమే లక్ష్యం

### మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం అత్యంతావశ్యకం

### మాజీ కౌన్సిలర్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు టి.శ్రీదేవి

వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర ) : చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం అత్యంత ఆవశ్యకమని మాజీ కౌన్సిలర్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు టి.శ్రీదేవి అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే సదుద్దేశ్యంతో మోదీ ప్రభుత్వం మహిళా బిల్లును ప్రవేశ పెట్టారని ఆమె స్పష్టం చేశారు. శనివారం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన మహిళా బిల్లును వ్యతిరేకించి వీగిపోయేలా అడ్డుకున్న ప్రతిపక్షాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆమె హెచ్చరించారు. చట్ట సభలలో మహిళల ప్రాధాన్యత తగ్గించడానికే ప్రతిపక్షాలు కంకణం కట్టుకున్నాయని ఆమె మండిపడ్డారు. గత ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి ప్రభుత్వ హయాములో మహిళలకు చట్ట సభలలో ప్రాధాన్యత కల్పించేందుకు చేసిన కృషిని కూడా అడ్డుకున్నారని ఆమె గుర్తు చేశారు. ప్రతిపక్షాలు వారసులు కూడా వారిని అనుసరించి మహిళా బిల్లును వ్యతిరేకించడం సిగ్గుచేటు అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి మహిళా బిల్లును అడ్డుకుని, జాతీయ విపత్తును అడ్డుకున్నామని పేర్కొనడం అతని అవివేకానికి నిదర్శమని ఆమె దెప్పి పొడిచారు. కాంగ్రెస్, ఎంఐఎం, కమ్యూనిస్టులు, బిఆర్ఎస్ పార్టీలకు తెలంగాణ మహిళా లోకం సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతుందన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు మరొక్కసారి పునరాలోచన చేసి మహిళా బిల్లు పాస్ అయ్యేలా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# పోషకాహారం చిన్నారుల ఆరోగ్యానికి పునాది: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర )పోషకాహారం చిన్నారుల ఆరోగ్యానికి పునాదియని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ రైతు వేదికలో పోషణ్ పక్వాడ వారోత్సవాలలో భాగంగా మండల స్థాయి పోషణ్ మేళా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హాజరై పలు కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్యార్థుల ఎగ్జిబిషన్, స్థానికంగా లభించే వనరులతో తయారు చేసే పోషకాహార పదార్థాల స్టాల్స్, చిరుధాన్యాలతో కూడిన ఆహార ప్రదర్శనలను కలెక్టర్ సందర్శించారు. పలు అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులకు కలెక్టర్ సమక్షంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కొత్తగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం కూడా చేపట్టారు. పూర్వ ప్రాథమిక విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థుల ప్రగతి రికార్డులను పరిశీలించి, వారి అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యోగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రతి రోజు కరెక్యులంలో భాగంగా కనీసం 15 నిమిషాల పాటు యోగా చేయించాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించడంతో పాటు ఇంటి వద్ద కూడా పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. మహిళలు రక్తహీనత సమస్యకు గురికాకుండా ఉండేందుకు ప్రోటీన్లు, ఫైబర్, ఐరన్ సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి, స్థానికులు ఈ సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భజన్ లాల్, కాజీపేట తహసీల్దార్ రాజు, ఎంఈఓ మనోజ్ కుమార్, ఆయుష్ విభాగం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ భాను ప్రకాష్, అంగన్వాడీ సూపర్వైజర్లు సృజన, రజిత, కవిత, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, పూర్వ ప్రాథమిక విద్యార్థులు మరియు వారి తల్లులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న కలెక్టరేట్ భవన్ లో మహాత్మా బసవేశ్వరా జయంతి ఉత్సవాలు...



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర):18 జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గల కలెక్టరేట్ భవన ఆవరణలో ప్రభుత్వపరంగా ఈ నెల 20న సోమవారం నాడు ఉదయం 10.30గంటలకు శ్రీ మహాత్మ బసవేశ్వరుని జయంతి వేడుక జరుపనున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా వీర శైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేంచే రాజేష్ తెలిపారు.ఈ కార్యక్రమనికి లింగ బలిజ కులస్తులు,ప్రజా ప్రతినిధులు, స్వామి వారి భక్తులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర ) : సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా చేపట్టే కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 20 నుండి 26 వరకు చేపట్టే సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంక్షేమ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... జిల్లాలో 34 గురుకుల పాఠశాలలన్నాయని, ఇట్టి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. గురుకుల పాఠశాలలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసు కుంటున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ వివరించారు. సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా చిన్నచిన్న మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకటా చారి, సీఈవో సుధీర్, డీఆర్ డిఓ శ్రీనివాస్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిపిఓ జయసుధ, డిఇఓ రేణుకాదేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిఎస్సీడీఓ జయపాల్ రెడ్డి, డిబిసిడిఓ మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకపోతే ప్రాణాలకే ముప్పు

**- మంచిర్యాల పట్టణ సిఐ ప్రమోద్ రావు**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18,(విజన్ ఆంధ్ర) : వాహనదారులు రోడ్డు భద్రత ప్రమాణాలు తప్పకుండ పాటించాలని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ముప్పు అని మంచిర్యాల పట్టణ సిఐ ప్రమోద్ రావు అన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతోత్సవాల్లో భాగంగా అరైవ్-అలైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా వాహనదారులకు రోడ్డు నియమాలు, ట్రాఫిక్ రూల్స్ మరియు హెల్మెట్ ప్రాముఖ్యత, వాహనదారులు పాటించాల్సిన నిబంధనలపై పట్టణ సిఐ ప్రమోద్ రావు తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోతే ఇంట్లో కుటుంబం కోలుకోలేదని గుర్తు చేశారు.ద్విచక్ర వాహనదారులు ప్రతి సారి ఇంట్లో నుంచి బయటకు వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పట్టణ ఎస్సైలు శ్రావణ్ కుమార్, మజారుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ లో పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణా తరగతులు

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర) : పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయని కళాశాల ప్రధానాచార్యులు బండి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మే నెల 13వ తేదీన పాలిసెట్ ప్రవేశ పరీక్ష జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు పరీక్షకు సమగ్రంగా సిద్ధం కావడానికి ఈ శిక్షణా తరగతులు ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. అందువల్ల ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. శిక్షణా తరగతులు ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.15 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. పూర్తి వివరాలకు 7989103692 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## 20న విద్యాపీఠంలో ఆద్యశిల మహోత్సవం



సంగారెడ్డి,విజన్ ఆంధ్ర బ్యూరో, (ఏప్రిల్ 18) : సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఈనెల 20వ తేదీన ఆద్య శిల స్థాపనోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఆశ్రమంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అష్టోత్తర శతావర్తన హనుమాన్ చాలీసా పారాయణ పురస్సర ఆద్య శిల స్థాపనోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు. 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. సాయంత్రం ఐదు గంటలకు భక్తులచే శిలలపై బీజాక్షరాలు రాయించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యాపీఠం సభ్యులు తోపాజి అనంత కిషన్, నీలం మధు, ప్రశాంత్ కుమార్, సెంథిల్ పాల్గొన్నారు.

# ఖమ్మం లో బిజెపి నిరసన



ఖమ్మం, ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర ) : చట్టసభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో కాంగ్రెస్ మరియు 'ఇండి' కూటమి అడ్డుకోవడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిరసన జ్వాలలు మిన్నంటాయి. శనివారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పరిసరాలు బీజేపీ మహిళా నాయకులు, కార్యకర్తల భారీ ధర్నాతో హోరెత్తాయి. దేశవ్యాప్తంగా 72 కోట్ల మంది మహిళల ఆకాంక్షలను కాలరాస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరును ఎండగడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ నేత రాహుల్ గాంధీలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేయడానికి ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు శీలం పాపారావు, రుద్ర ప్రదీప్ తదితరులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తన పుట్టుక నుండే మహిళా వ్యతిరేక వైఖరిని అవలంబిస్తోందని మండిపడ్డారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అత్యంత సాహసోపేతంగా, చిత్తశుద్ధితో తీసుకువస్తే, దానిని అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ చారిత్రక ద్రోహానికి పాల్పడిందని ధ్వజమెత్తారు. కేవలం తమ కుటుంబాల స్వార్థం కోసం, రాజకీయ ఉనికి కోసం మహిళల హక్కులను బలిపెడుతున్న డూప్లికేట్ గాంధీలు, స్టాలిన్, అఖిలేష్ వంటి నేతలకు మహిళా శక్తి తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. సామాన్య మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టడం ఇష్టం లేని పితృస్వామ్య పోకడలను కాంగ్రెస్ కూటమి వీడకపోతే, రాబోయే రోజుల్లో ఆ పార్టీని మహిళా లోకమే బొంద పెట్టడం ఖాయమని వారు గంభీరంగా వ్యాఖ్యానించారు.

# సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తాం -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): 18ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 20వతేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాల అమలును విజయవంతం గానిర్వహిం చాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించనున్న "సంక్షేమ వారోత్సవాలు"ను ప్రతీ జిల్లాలో సమగ్రంగా, ప్రజలకు చేరువగా నిర్వహించాలని స్పష్టం చేశారు. సాయంత్రం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెక్రటేరియట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ. సంక్షేమ వారోత్సవాల సందర్భంగా వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న గురుకుల, సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పనకు కృషి చేయాలన్నారు.సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలనువిజయవంతంగా అమలు చేయడానికి నాగర్ కర్నూల్ జిల్లా యంత్రాంగం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వెల్లడించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి అదనపు కలెక్టర్లు అమరేందర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.సంక్షేమ వారోత్సవాల నిర్వహణకు ముందస్తుగా విస్తృత స్థాయి ప్రణాళికలు రూపొందించి, అన్ని సంబంధిత శాఖలను సమన్వయం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, వసతి గృహాల వార్డెన్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, కార్యక్రమాల అమలు విధానం, బాధ్యతల విభజనపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించినట్లు చెప్పారు. ప్రతి శాఖ తమ పరిధిలోని కార్యక్రమాలను సమయపాలనతో అమలు చేయాలని ఆదేశించామని వెల్లడించారు.జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొంటూ, వివిధ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వార్డెన్లతో నేరుగా చర్చించినట్లు తెలిపారు.కొన్ని చోట్ల విద్యార్థుల సంఖ్య సామర్థ్యాన్ని మించిపోవడం గమనించి, అదనపు వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత, భద్రత వంటి అంశాల్లో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, సంక్షేమ వసతిగృహాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. సంక్షేమ వారోత్సవాల రోజువారీ కార్యక్రమాల వివరాలను తెలియజేస్తూ, ఈనెల 20న జిల్లా స్థాయిలో సమావేశం నిర్వహించి వివిధ సంక్షేమ పథకాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. 21న వసతి గృహాల్లో చదివి వెళ్లిన పూర్వ విద్యార్థులకు మండల స్థాయిలో కెరీర్ గైడెన్స్ాన్ని లింగ్కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్ దిశను స్పష్టంగా చూపించేలానిపుణుల తోఈకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.22న వసతి గృహాలలో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని, తాగునీటి సౌకర్యం, విద్యుత్, సీసీ కెమెరాల వ్యవస్థ, పెయింటింగ్, మరుగుదొడ్ల మరమ్మతులు వంటి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. 23న సంక్షేమగురు కులపాఠశాలల్లో తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రగతి, సమస్యలపై చర్చించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఇక 24న ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఏటీసీలకు తీసుకెళ్లి ఉపాధి అవకాశాలపై మార్గదర్శనం అందించనున్నట్లు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు విస్తరించేలా ఈ కార్యక్రమాలుఉపయోగపడతాయని అన్నారు. 25న జిల్లా స్థాయిలో అచ్చంపేట వద్ద వసతి గృహాల విద్యార్థులకు ప్రత్యేకకార్యక్రమంనిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఆహార భద్రత, ఆరోగ్యపరిరక్షణపైఅవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు చెప్పారు.సంక్షేమ వారోత్సవాల చివరి రోజు అయిన 26న మండల స్థాయిలోపెద్దగ్రామపంచాయతీలలో బడిబాటపై అవగాహనకార్యక్రమాలునిర్వహించడంతో పాటు, విద్యార్థుల చేరికలు పెంపొందించే దిశగా ప్రత్యేకచర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ మొత్తం కార్యక్రమాలను జిల్లా యంత్రాంగం సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి వర్గానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేరేలా కృషి చేయడమే లక్ష్యమని, ఈ వారోత్సవాలు ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తాయని కలెక్టర్ బాదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్సో వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని రైతులు కేంద్ర రైతు పోర్టో 67% నమోదు చేయించడం పూర్తయిందని 100% ఆన్లైన్ నమోదు ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖల అధికారులు కే ఉమాపతి, ఫిరంగి, యాదగిరి, డిఇఓ రమేష్ కుమార్, డిపిఓ శ్రీరాములు, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ....

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18,(విజన్ ఆంధ్ర) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు.

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని 102 ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుద్ధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ప్రజలకు బేశరథ క్షమాపణ చెప్పాలి....డిసిసి ప్రెసిడెంట్.



అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 18.2026 : తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు తేజస్వి సూర్య దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎంపీ తేజస్వి సూర్యకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం డిసిసి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అనేక మంది అమరుల త్యాగాలతో, దీర్ఘకాల పోరాటంతో సాధించబడిందని, ఇది ఎవరి దయతోనో ఏర్పడిన రాష్ట్రం కాదని అన్నారు.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను బలి ఇచ్చారని.. అలాంటి త్యాగాల పునాదులపై ఏర్పడినటువంటి తెలంగాణ రాష్ట్రం పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని హెచ్చరించారు. బే షరతుగా ఎంపీ తేజశ్రీ సూర్య తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యుల అరుదైన చికిత్స



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర ) : హైదరాబాద్‌లో వైద్య రంగంలో మరో ప్రేరణాత్మక ఘటన చోటుచేసుకుంది. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరిన 40 ఏళ్ల వ్యక్తిని అత్యాధునిక న్యూరో క్రిటికల్ కేర్‌తో వైద్యులు సురక్షితంగా కాపాడిన సంఘటన నగరంలో చర్చనీయాంశమైంది. ఈ విజయవంతమైన చికిత్స యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగింది. తీవ్రమైన తలనొప్పి, వరుస వాంతులతో బాధపడుతూ వచ్చిన రోగి పరిస్థితిని వైద్యులు వెంటనే గుర్తించారు. అత్యవసరంగా నిర్వహించిన సీటీ స్కాన్‌లో మెదడులోని సిరెబెల్లం భాగంలో రక్తస్రావం జరిగినట్లు తేలింది. ఈ పరిస్థితి అత్యంత ప్రమాదకరమైందిగా వైద్యులు పేర్కొన్నారు. సమయానికి చికిత్స అందించకపోతే కోమా లేదా మరణానికి దారితీసే ప్రమాదం ఉన్నదని వెల్లడించారు. సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ బెట్ల ఆధ్వర్యంలో వైద్య బృందం రోగిని ఐసీయూలో చేర్చి ప్రత్యేక చికిత్స ప్రారంభించింది. రోగికి ఇప్పటికే రుమాటిక్ హార్ట్ డిసీజ్, మైట్రల్ స్టెనోసిస్, మైట్రల్ రిగర్జిటేషన్ వంటి గుండె సమస్యలు ఉండటం, అలాగే రక్తాన్ని పలుచన చేసే మందులు వాడటం వల్ల పరిస్థితి మరింత క్లిష్టమైంది. అయినప్పటికీ, న్యూరో, కార్డియాలజీ, క్రిటికల్ కేర్ నిపుణులు సమన్వయంతో చికిత్స అందించారు. యాంటికోగ్యులెంట్ మందులను వెంటనే నిలిపివేయడం, మెదడు వాపును తగ్గించే చికిత్స, ఫిట్స్ నివారణ మందులు, రక్త గడ్డకట్టే లోపాల సరిదిద్దడం వంటి చర్యలు చేపట్టారు. రోగి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, శస్త్రచికిత్స అవసరం లేకుండా కన్జర్వేటివ్ విధానంలోనే చికిత్స కొనసాగించారు. చికిత్సకు అనుకూలంగా స్పందించిన రోగి క్రమంగా కోలుకుని పూర్తి స్పృహను తిరిగి పొందాడు. చేతులు, కాళ్లు సాధారణంగా కదిలించగలిగాడు. ఆసుపత్రిలో ఉన్నంత కాలం ఎలాంటి న్యూరోలాజికల్ సమస్యలు తలెత్తలేదు. అనంతరం పూర్తిగా స్థిరమైన ఆరోగ్య స్థితిలో రోగిని డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సీ సంతోష్ కుమార్ మాట్లాడుతూ... గుండె సంబంధిత సమస్యలు, మెదడు రక్తస్రావం రెండూ కలిసివచ్చిన క్లిష్ట పరిస్థితిలో సమయానికి తీసుకున్న నిర్ణయాలు, నిపుణుల సమన్వయం ఈ విజయానికి ప్రధాన కారణాలు అని తెలిపారు. ఈ ఘటన ద్వారా ప్రాణాపాయ న్యూరోలాజికల్ పరిస్థితుల్లో సమయానికి నిర్ధారణ, నిపుణుల వైద్యం, మల్టీడిసిప్లినరీ సమన్వయం ఎంత ముఖ్యమో మరోసారి రుజువైంది. యశోదా ఆసుపత్రి వైద్య బృందం చూపిన నైపుణ్యం, అత్యవసర వైద్య సేవల్లో వారి ప్రతిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో యశోద సూపర్ స్పెషాలిటీ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, మేనేజింగ్ వాసుకిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నారీశక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టం

**-బిజెపి స్టేట్ మీడియా ప్యానెలిస్ట్ డా.ప్రభా గౌడ్**

హైదరాబాద్, ఏప్రిల్ 18 (విజన్ ఆంధ్ర) : నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని బిజెపి స్టేట్ మీడియా ప్యానెలిస్ట్ డా.ప్రభా గౌడ్ మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించడాన్ని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇంటి దగ్గర రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఆమెను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డా.ప్రభా గౌడ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ 33 శాతం రిజర్వేషన్లతో 'మహిళా నేతృత్వంలో అభివృద్ధి'కి బాటలు వేస్తుంటే, కాంగ్రెస్, 'ఇండి' కూటమి కుట్ర పూరితంగా దానిని అడ్డుకుని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయని విమర్శించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ముమ్మాటికీ మహిళా ద్రోహులని మండిపడ్డారు. మహిళలందరినీ ఓడించినందుకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కూటమి సంబురాలు చేసుకోవడం దారుణం అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో బీజేపీకి మైలేజీ రావొద్దని రాత్రికి రాత్రి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుట్ర చేశారని, నువ్వు కొట్టినట్లు చేయ్... నేను ఏడ్చినట్లు చేస్తానని... ఒకరికొకరు డ్రామాలు ఆడుతున్నారని అన్నారు.

## తూముకుంట జిల్లా పరిషత్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 18, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): షామీర్పేట్ మండలంలోని తూముకుంట జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్కూల్లో ప్రైమరీ , హై స్కూల్ ఉన్నందున ప్రాధాన్యత క్రమంలో విద్యార్థులకు కనీస సదుపాయాలు అందించాలని అన్నారు. అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు కావాలని ప్రిన్సిపల్ అడగగా, కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రతిపాదనలు పంపాలని సూచించారు. తరగతి గదులను కంప్యూటర్ ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు. నీటి ఎద్దడి చాలా ఉందని మున్సిపల్ వాటర్ సరిపోవడం లేదని బోర్ వేయించాలని ప్రిన్సిపల్ కోరగా సంబంధిత అధికారులకు తెలియజేసి బోర్ వేయించాలని ఆదేశించారు. అత్యవసరమైన మరమ్మత్తులు ముందుగా చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయ్ కుమారి, షామీర్పేట్ తాహసిల్దార్ సుచరిత , స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఈడి లైట్స్ మంజూరు



మునుగోడు ఏప్రిల్ 18(విజన్ఆంధ్ర న్యూస్) : మండల పరిధిలోని బీరెల్లిగూడెం గ్రామపంచాయతీకి 29 ఎల్ఈడి లైట్స్ మంజూరు చేసిన ఎమ్మెల్యే గౌరవ శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామంలో రాత్రి వేళలో ఎదురవుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఎల్ఈడి లైట్లు మంజూరు చేశారు, ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ దాసరి గోవర్ధన్ యాదవ్,పంచాయతీ కార్యదర్శి చిరుమర్తి వెంకన్న, ఉప సర్పంచ్ దోటి వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి సత్యనారాయణ,మరియు పాలకవర్గ సభ్యులు దాసరి మహారాజ్, అయితే గోని సుజాత అశోక్, దాసరి రమ్య రాం బాబు, గ్రామ పెద్దలు, దాసరి రాములు, బూడిద లింగస్వామి, దోటి శ్రీశైలం, బొల్లం నరసింహ, దాసరి నాగరాజు, బొల్లం నాగరాజు, దాసరి యాదయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ మందరీ శంకర్, వెంపాల నరసింహ, తదితరులు, పాల్గొన్నారు.

## నేడు మాస్ ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్స్

ఖమ్మం, ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర) : గత మాసంలో ప్రారంభమైన మాస్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్ పోటీ జిల్లాలోని మధిర నియోజకవర్గ ఎర్రుపాలెం మండలంలో గల మీనవోలు పిల్లిబోస్ గ్రౌండ్ లో ఆదివారం జరగనుంది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్స్ లో ఫస్ట్ సెమీ ఫైనలిస్టు, సెకండ్ సెమీ ఫైనలిస్ట్ గా విజేతలైన టీములకు తలా రూ.10 వేలు బహూకరించారు. ముస్లి ఐక్య సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన రెండు రాష్ట్రాల స్థాయి క్రికెట్ మాస్ ప్రీమియర్ లీగ్ ఆదివారం జరిగే ఫైనల్ తో ముగియనుంది. ఇందులో విజేతగా నిలిచే జట్టుకు రూ.75వేల బహూకరించనున్నారు. శనివారం జరిగిన పోటీలో ఫస్ట్ సెమీఫైనలిస్టుగా బీసీసీ మధిర, రెండో ఫైనలిస్ట్ గా మాస్ కింగ్స్ లెవెన్ మీనవోలు కాగా ఫైనల్ లో బుచ్చిరెడ్డిపాలెం, అగ్రెసివ షటర్ ఖమ్మం జట్లు తలపడనున్నాయి. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు షేక్. బాసిత్ అలీ, ఆర్గనైజర్ మహమ్మద్ రఫీ, కోశాధికారి షేక్ నాగుల్ మీరా, కమిటీ సభ్యులు షేక్ జిలానీ, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే -అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి

**- బొట్టు శివకుమార్ కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పిలుపు**



మునుగోడు ఏప్రిల్ 18(విజన్ఆంధ్ర న్యూస్) : ఏప్రిల్ మాసంలో మహానీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఏప్రిల్ 19న నిర్వహించనున్న పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (ఖవూా) రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్టు శివకుమార్ పిలుపునిచ్చారు, కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్ లో పూలేఅంబేద్కర్ జన జాతర కరపత్రాలను ఆవిష్కరించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ. మహానీయుల ఆశయ సాధన కోసం ఖవూా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు, కుల వివక్ష, అంటరానితనం నిర్మూలించి మనుషులంతా సమానమనే భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు, కులం, మతం ఆధారంగా సమాజాన్ని విభజించడం సరికాదని స్పష్టం చేశారు, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్న నేటికి దళితులపైన హత్యలు, అత్యాచారాలు సాంఘిక బహిష్కరణలు దాడులు కొనసాగుతున్నాయని,దళితవాడలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని,దళిత కాలనీలలో కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం దళితులకు కేటాయించిన బడ్జెట్ ను దళితుల అభివృద్ధి కొరకు ఖర్చు పెట్టకుండా దళితులకు అవసరం లేనటువంటి రంగాలకు ఖర్చు పెడుతున్నారని అన్నారు,దళితుల సమగ్ర అభివృద్ధి కోసం కేవిపిఎస్ అనేక ఉద్యమాలు నిర్వహించిందని, జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు, స్మశానవాటికల భూముల కేటాయింపు వంటి అంశాలలో విజయాలు సాధించిందని తెలిపారు. ఇంకా ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన దళిత నిరుద్యోగుల కోసం ఎస్సీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలి ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలి దాడుల బాధితులకు ఇవ్వాల్సిన పరిహారం వెంటనే చెల్లించాలి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులను ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలి హాస్టల్‌లకు పక్కా భవనాలు నిర్మించాలి ఈ సమస్యల సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. పూలేఅంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఏప్రిల్ 19న నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో ఉదయం 11 గంటలకు ఆటపాటమాట కార్యక్రమాలతో జన జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఎర్ర సురేష్, పందుల మహేష్, ఏర్పుల క్రాంతి కుమార్, గోలి ప్రవీణ్ ,ఈరేటి వెంక న్న , లింగయ్య, సైదులు, పాక మహేష్, వెంకన్న, జితేందర్, తదితరులు, పాల్గొన్నారు.

# దళారులను నమ్మొద్దు ఐకేపీ కేంద్రంలో అధిక ధర:సర్పంచ్ చిన్నం బీరప్ప



ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర) : ఉప్పలపహాడ్ గ్రామంలో ఐకేపీ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ చిన్నం బీరప్ప చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో కొత్తగా నెలకొల్పిన ఐకేపీ కేంద్రంను ప్రతి రైతు వినియోగించుకోవాలని అలాగే చుట్టుపక్కల ఉన్న గ్రామాలు పారుపల్లి మోదుబావి గూడెం టీ రేపాక రైతులు వినియోగించుకోవాల్సిందిగా కోరనైనది అదే విధంగా దళారులకు ఇచ్చి మోసపోవద్దని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ రేపాక సర్పంచ్ బండ శీను పారుపల్లి సర్పంచ్ మాధవి శ్రీనివాస్ ఉప్పలపహాడ్ ఉపసర్పంచ్ మర్యాల స్వరాజ్యలక్ష్మి గ్రామ సంఘం బంధం అధ్యక్షురాలు తీగల స్వప్న వార్డు సభ్యులు గంగాపురం పరమేష్ చిన్నం శ్రీనివాస్ రాంపాక నర్సయ్య ఆత్మకూర్ ఎం ఏపీఎం నరసింహ ఎఎ కొమురయ్య సీసీ లోడే వెంకటేశ్వర్లు సీసీ హరిబాబు మాజీ ఎంపీటీసీలు మర్యాల వెంకటేశ్వర్లు గుప్తా గ్రామ నాయకులు రైతులు లగ్గాని బాలరాజు సాయి రెడ్డి మల్లారెడ్డి గారుసాయి రెడ్డి చంద్రారెడ్డి తీగల అశోకు గంధమాల శ్రీను లోడ బిక్షం లోడ శ్రీకాంత్ గుమ్మడిల్లి సోమ మల్లయ్య మహమ్మద్ ఇక్బాల్ లగ్గాని వెంకన్న చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల రైతులు హమాలీ కూలీలు ఐకేపీ సెంటర్ నిర్వాహకులు మర్యాల నాగభూషణ్ గుప్తా చిన్నం అలివేలు గ్రామ కారోబార్ కడగంచి ఆంజనేయులు మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు ఘనంగా సన్మానం

**- ఎస్ఐఓ ఆధ్వర్యంలో టిఎంఆర్ జెసి -1 టాపర్స్ కు సన్మానం**

**- రాష్ట్ర ఎస్ఐఓ విస్తరణ కార్యదర్శి అజీమ్ ఖాన్, జిల్లా జెఐహెచ్ అధ్యక్షుడు ఫయాజుద్దీన్**



వికారాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర ) : విద్యార్థులలో విద్యా సూక్తిని, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎస్ఐఓ విస్తరణ కార్యదర్శి అజీమ్ ఖాన్, జిల్లా జెఐహెచ్ అధ్యక్షుడు ఫయాజుద్దీన్ అన్నారు. విద్యార్జనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వేదికపై ఘనంగా సన్మానం చేయడంతో తోటి విద్యార్థులలో కూడా విద్య పట్ల ఆసక్తి పెరుగుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఎస్ఐఓ వికారాబాద్ యూనిట్, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ జూనియర్ కాలేజ్ వికారాబాద్‌లో అత్యుత్తమంగా రాణించిన విద్యార్థులను సన్మానించేందుకు విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విజన్ ఆంధ్ర జిల్లా బ్యూరో మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడమే లక్ష్యంగా సన్మానం నిర్వహిస్తున్నామని వారు స్పష్టం చేశారు. విద్యలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను వేదికపై సన్మానించడంతో తోటి విద్యార్థులలో పోటీ తత్వం ఏర్పడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తోటి విద్యార్థికి వేదికపై సన్మానం జరగడంతో నేను కూడా అత్యుత్తమంగా రాణించాలనే జిజ్ఞాస కలుగుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఎస్ఐఓ ద్వారా చేసే ప్రయత్నం విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న మేధాశక్తిని చైతన్యం చేయడానికి ఈ సన్మానం ఎంతగానో ఉపయోగపడుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. వ్యక్తిగతంగా సన్మానించడం కంటే సమూహ బృందంలో సన్మానించడంతో విద్య పట్ల ఆసక్తి కలుగుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఎస్ఐఓ ద్వారా సన్మానం పొందిన విద్యార్థులు రాజ్ నారాయణ (ఎంపిసి - ఫస్ట్ ఇయర్), ఫైజల్ (ఎంపిసి - సెకండ్ ఇయర్), సమద్ పాషా (బైపిసి - ఫస్ట్ ఇయర్), అఖిల్ (బైపిసి - సెకండ్ ఇయర్). ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎస్ఐఓ యూనిట్ అధ్యక్షుడు మహ్మద్ ముర్తుజా, వికారాబాద్ ఎస్ ఐ ఓ యూనిట్ కార్యదర్శి అఫ్నాన్ ఖాలెద్ తదితర సభ్యులు టి జి ఎంఆర్ జెసి బాయ్స్ -1 కాలేజ్ ప్రిన్సిపాల్ బి. సత్యానందం హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కాలేజ్ ప్రిన్సిపాల్ కు ఎస్ఐఓ వికారాబాద్ తరపున అందించిన సన్మానాలను స్వీకరించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యం

**- డీఎస్పీ ఆదినారాయణ**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర) : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో బాధ్యతగా వ్యవహరించాలని డీఎస్పీ ఆదినారాయణ పిలుపునిచ్చారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో వాహనదారులకు వినూత్నంగా "అరైవ్ అలైవ్" అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ ఆదినారాయణ హాజరయ్యారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వాహనదారులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల కంటే రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియమాలు పాటించడంలో ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. హెల్మెట్, సీటుబెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని తెలిపారు. ప్రజల భద్రత, శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగల పౌరులుగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యాసంగి వరి కొనుగోలు పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలి

**- అదనపు కలెక్టర్ వేణుగోపాల్**



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 18(విజన్ ఆంధ్ర) : యాసంగి 2025-26 సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఆయన కార్యాలయంలో రైస్ మిల్లర్లు, ఎఫ్‌సీఐ అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో సుమారు 83,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వ్యవసాయ శాఖ అధికారులు నాణ్యత ప్రమాణాల ప్రకారం పరిశీలించి, అర్హమైన ధాన్యానికే టోకెన్లు, కొనుగోలు పత్రాలు జారీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పిఆర్-126 వరి రకం పై రైస్ మిల్లర్లు అసంతృప్తి వ్యక్తం చేసిన అంశాన్ని ప్రస్తావించారు. పిన్‌పాయింట్ డ్యామేజ్ సమస్య కారణంగా ఎఫ్‌సీఐ వద్ద బియ్యం ఆమోదంలో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలిపారు. దీనిపై అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగిన సౌకర్యాలు కల్పించి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతలు ఉన్న నేపథ్యంలో రైతులు ఎండల సమయంలో కాకుండా చల్లని సమయాల్లో ధాన్యం తీసుకురావాలని అవగాహన కల్పించాలని అన్నారు. రైస్ మిల్లర్లు తమ మిల్లుల వద్ద హమాలీలు, గోదాం సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సంబంధిత సిబ్బందికి శిక్షణ ఇచ్చి సమన్వయంతో పనిచేస్తూ కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ విద్య చందన, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ. ప్రేమ్ కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి త్రినాధ్ బాబు, జిల్లా సహకార అధికారి రాజశేఖర్, ఎఫ్‌సీఐ అధికారులు వెంకట రమణ, పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలి.

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**




అసిఫాబాద్ ( విజన్ ఆంధ్ర ) ఏప్రిల్ 18, 2026; ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో 7 రోజులపాటు ప్రభుత్వం సంక్షేమ విద్యాలయాలు, వసతి గృహాలలో నిర్వహించనున్న సంక్షేమ వారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజులపాటు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో వంటగదులు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ నిర్వహించాలని, వసతి గృహాలలో మైనర్ మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఉమ్మడిగా సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, ఫార్మర్ రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 7 రోజులపాటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్. సి., ఎస్. టి., బి. సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి నదీమ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులకు మించి అంతస్తుల నిర్మాణం

**- ప్రభుత్వ భూమిని ఆక్రమించి పెద్ద భవనాలు నిర్మాణం**

**-కౌన్సిలర్ దశరత్ రెడ్డీ**



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో (ఏప్రిల్ 18) : ప్రభుత్వ భూమి కబ్జాలు యథేచ్ఛగా నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదనే 11వ వార్డ్ కౌన్సిలర్ దశరత్ రెడ్డీ అన్నారు. శనివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి పట్టణంగా గుర్తింపు పొందిన 11వార్డ్ కాల క్రమేణా అభివృద్ధి చెందుతూ విస్తరిస్తోందని . ఈ తరుణంలో భవన నిర్మాణాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయిఅని ఆయన అన్నారు. మున్సిపల్ చట్టాలు స్పష్టంగా ఉన్నప్పటికీ అవి అమలుకు నోచుకోవడంలేదని 11 వార్డ్ కౌన్సిలర్ దశరథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులకు మించి అక్రమ కట్టడాలు, ప్రభుత్వ భూమాలను కంచె వేసి కబ్జాకు గురి కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమం లో కాలనీ పెద్దలు మాణిక్ రెడ్డీ. కిష్టారెడ్డీ. దామోదర్ రెడ్డీ. మహమ్మద్ జానీ. అమర్ రెడ్డీ.మునూర్ శ్రీను.కలివేముల అశోక్. హరి వర్ధన్ రెడ్డీ .నర్సిములు . రామ్ రెడ్డీ.నరేష్ రెడ్డీ.తీర్మల్ రెడ్డీ ఆవేదన వ్యక్తం చేన్నారు.

# మహిళా బిల్లు పై కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బీజేపీ ఆందోళన, రాస్తారోకో



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18,(విజన్ ఆంధ్ర) : చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశంతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టడంతో కాంగ్రెస్ పార్టీ 33 శాతం మహిళ బిల్లును వ్యతిరేకించడం పై బిజెపి మహిళల నాయకురాలు జోగుల శ్రీదేవి మండిపడ్డారు. శనివారం మంచిర్యాల పట్టణంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు జోగుల శ్రీదేవి మాట్లాడుతూ 1996 లో మహిళల రిజర్వేషన్ బిల్లు అప్పటి ప్రధాన మంత్రి హెచ్.డి. దేవెగౌడ ప్రభుత్వంలో ప్రవేశపెట్టబడిందని,ఆ ప్రభుత్వం కాంగ్రెస్ మద్దతుపై ఆధారపడి ఉండేదని, కాంగ్రెస్ అది చట్టంగా మారకుండా అడ్డుకుందని అన్నారు. 1998, 1999, 2002, 2003 అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నాలుగు సార్లు ఈ బిల్లును తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ బిల్లులో2/3 మెజారిటీ కోసం కాంగ్రెస్ మద్దతు కీలకం కావడంతో ప్రతి సారి కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లును అడ్డుకుంటుందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీకి మహిళల పట్ల చిత్త శుద్ధి లేదని, యావత్ దేశ మహిళల గౌరవాన్ని కించపరిచేలా మహిళా బిల్లును అడ్డుకుందని విమర్శించారు. 2010 లో బీజేపీ యూపీఏ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి రాజ్యసభలో బిల్లును ఆమోదింపజేసిందని,కానీ లోక్‌సభలోకి వచ్చేసరికి కాంగ్రెస్ వెనుకడుగు వేసిబిల్లును ముందుకు తీసుకురాకుండా అడ్డుకోవడం దుర్మార్గం అని అన్నారు. 2026 ప్రతిపాదన పరిస్థితిని పూర్తిగా మార్చిందని,2029 ఎన్నికల నుంచే అమలు చేయాలని స్పష్టం చేసిందన్నారు. అక్కడే అసలు నిజం బయటపడిందని, మహిళల రిజర్వేషన్ నిజంగా అమలులోకి రావాల్సిన సమయం రాగానే, కాంగ్రెస్ మరియు దాని మిత్రపక్షాలు మరోసారి ఈ 33 శాతం బిల్లును మరొక్కసారి అడ్డుకొని కాంగ్రెస్ మరి దాని మిత్రపక్షాలు తమ యొక్క వక్రబుద్ధిని చూపించారని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి దేశ వ్యాప్తంగా ప్రజలు, మహిళలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ముఖేష్ గౌడ్, జిల్లా నాయకులు బేర సత్యనారాయణ, పచ్చ స్వప్న,మెతె సుజాత,మంద స్వాతి,సురచి స్వాతి,శ్రీ రాంపూర్ మహిళ మోర్చా జిట్టవేని రేణుక, శ్రీరాంపూర్ జంక్షన్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు బొంగోని శిరిష, గర్మిళ్ల జోన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు బైరం లక్ష్మి, పద్మ,మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజు, సత్రం రమేష్,కుర్ర చక్రవర్తి, ప్రధాన కార్యదర్శులు పొన్నవేని సదయ్య,చిరంజీవి, బద్రి శ్రీకాంత్, రమణ వేణి శ్రీనివాస్, నేరేడుగొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు



మునుగోడు ఏప్రిల్ 18(విజన్ఆంధ్ర న్యూస్) : మండల కేంద్రంలోనీ గ్రామ పంచాయతీ అధ్వర్యంలో శనివారం రోజున అంబేద్కర్ చౌరస్తాలో రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఎండలు తీవ్రంగా ఉండడంతో చౌరస్తాలో ప్రయాణించే జనాలకు ప్రయాణికులకు నీరు అందుబాటులో ఉండాలని చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో.సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,వార్డు మెంబర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# జూలూరుపాడు మండల కేంద్రంలో మొక్కజొన్న కేంద్రాలు ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే



జూలూరుపాడు ఏప్రిల్ 19 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండలం పడమట నర్సాపురం గ్రామ పంచాయతీ పరిధిలో సి ఎం ఆర్ చెక్కుల లబ్ధిదారుల కు చెక్కులను ఘనంగా పంపిణీ చేశారూ ఈ కార్యక్రమానికి వైరా శాసనసభ్యులు శ్రీ మాలోతు రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ లేళ్ల వెంకటరెడ్డి , కాంగ్రెస్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ , వెంగన్నపాలెం మాజీ ఎంపిటిసి శ్రీ దుద్దుకూరు మధుసూదన్ రావు , మండల ఓబీసీ అధ్యక్షులు ఆర్కే నాయుడు పడమటి నరసాపురం గ్రామ సర్పంచ్ శ్రీమతి సంగం లక్ష్మీ కుమారి , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లేళ్ల గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే సంబంధిత అధికారులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం అందించబడినందుకు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

# భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలి - జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లాప్రతినిధి ఏప్రిల్ 18 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో చేపట్టిన పలు ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో స్పష్టమైన పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గౌరవెల్లి, దేవాదుల, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే, ఆర్వోబీలకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, పనుల పురోగతి, భూభారతి దరఖాస్తులు, మీసేవ సర్టిఫికెట్ల పరిష్కారం తదితర అంశాలపై అదనపు కలెక్టర్ ఎన్. రవితో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు గౌరవెల్లి, దేవాదుల, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే మరియు ఇతర ప్రాజెక్టుల భూసేకరణ స్థితిగతులు, పురోగతిపై వివరాలు సమర్పించారు. కలెక్టర్ వాటిని సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్వోబీలకు సంబంధించిన భూసేకరణలో పెండింగ్‌లో ఉన్న అంశాలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణ, పెగ్ మార్కింగ్ వంటి కీలక పనుల్లో క్షేత్రస్థాయిలో పురోగతి ఉండాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పెగ్ మార్కింగ్, పనుల పురోగతిపై వారానికోసారి సమీక్షలు నిర్వహిస్తున్నందున, ప్రతి శాఖ నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని స్పష్టం చేశారు. వచ్చే శనివారం నాటికి పురోగతి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. అదనంగా, భూభారతి దరఖాస్తులు మరియు మీసేవ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియపై అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆర్డీవోలు, తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, దేవాదుల ఈఈ మంగీలాల్, గౌరవెల్లి ప్రాజెక్ట్ డీఈ చైతన్య, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, తహసీల్దార్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.